## విలేఖరులు కావలెను

పత్రికా రంగం లో సరికొత్త సంచలనం..
మా జన సముద్రం..
ప్రతి అక్షరం జనం కోసం మా నినాదం..
అనుక్షణం ప్రజా ప్రయోజనమే మరియు సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగనున్న మా పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా విలేఖరులు కావలెను..సామాజిక స్పృహ,వార్తల సేకరణ పట్ల మక్కువ.. నిజాయితీ ఇవే మా విలేఖరులకు ఉండవలసిన ముఖ్య అర్హతలు..!
సంప్రదించండి.. 9494184136



RNI NO:APTEL16151

నిరంతర వార్తా ప్రవాహం

# జనసముద్రం న్యూస్

ప్రతి అక్షరం జనం కోసం

Save Farmers

JANASAMUDRAM.COM

సంపుటి:04 | సంచిక:137 | శుక్రవారం డిసెంబర్ 12 2025 | ఎడిటర్: వేణు గోపాల్ రెడ్డి | పేజీలు:08 | వెల.రూ. 2.00


## ‘డిసెంబరు 3న అనుకోని ఘటనలు’.. ఇండిగో బోర్డ్ ఛైర్మన్ ఏమన్నారంటే..!



2లో

## పలు రాష్ట్రాల్లో ఎస్ఐఆర్ గడువును పొడిగించిన ఈసీ



2లో

## అమిత్ షా ఆందోళనగా కనిపించారు: రాహుల్ గాంధీ



2లో

# పురపాలక, పట్టణాభివృద్ధి శాఖలో సమగ్ర నీటి నిర్వహణ

## రూ.9,500 కోట్లతో 506 ప్రాజెక్టులకు పరిపాలన అనుమతులు

- అమరావతిలో లోక్‌భవన్, అసెంబ్లీ దర్బార్ హాల్ నిర్మాణం
- గవర్నర్ కార్యాలయం, రెండు గెస్ట్ హౌస్‌లు, స్టాఫ్ క్వార్టర్లకు అనుమతి
- 44 అంశాలపై మంత్రివర్గం సుదీర్ఘంగా చర్చ
- 3057 మందికి క్వాంటం అప్లికేషన్స్‌లో శిక్షణ
- కేబినేట్ వివరాలు వెల్లడించిన మంత్రి పార్థసారథి

## క్వాంటం కంప్యూటింగ్‌లో రూ.1421 కోట్ల పెట్టుబడులు



అమరావతి,డిసెంబర్11 పురపాలక, పట్టణాభివృద్ధి శాఖలో సమగ్ర నీటి నిర్వహణకు సంబంధించి దాదాపు రూ.9,500 కోట్లతో 506 ప్రాజెక్టులకు పరిపాలన అనుమతులకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది. రాజధాని అమరావతిలో లోక్‌భవన్, అసెంబ్లీ దర్బార్ హాల్, గవర్నర్ కార్యాలయం, రెండు గెస్ట్ హౌస్‌లు, స్టాఫ్ క్వార్టర్ల నిర్మాణానికి మంత్రివర్గం అంగీకారం లభించింది. ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన సచివాలయంలో దాదాపు రెండున్నర గంటల పాటు సాగిన మంత్రివర్గ సమావేశంలో 44 అజెండా అంశాలకు ఆమోదం తెలిపారు. సమావేశం ముగిసిన తర్వాత కేబినెట్ నిర్ణయాలను మంత్రి పార్థసారథి మీడియాకు వివరించారు. 44 అంశాలపై మంత్రివర్గం సుదీర్ఘంగా చర్చించి ఆమోదం తెలిపిందని మంత్రి పార్థసారథి తెలిపారు. అమృత్ 2 లో భాగంగా 2026 మార్చి 31 కల్లా పెండింగ్ పనులు ప్రారంభించాలని కేంద్రం స్పష్టం చేసిందని.. అమృత్ 2లో భాగంగా 506 పెండింగ్ ప్రాజెక్టులను రూ.9,613 కోట్ల నిధులతో చేపట్టేందుకు మంత్రివర్గం ఆమోదం తెలిపిందన్నారు. రూ.163 కోట్లతో అమరావతిలో లోక్ భవన్ నిర్మాణానికి టెండర్లు పిలిచే ప్రతిపాదనలకు ఆమోదం లభించిందన్నారు. పేజి 2లో

## జగన్ విమర్శలపై భాజపా దీటుగా కౌంటర్ ఇవ్వాలి: ప్రధాని మోదీ

దిల్లీ: ఏపీలో సీఎం చంద్రబాబు తో కలిసి ముందుకు సాగడం మంచి పరిణామమని ప్రధాని నరేంద్రమోదీ అన్నారు. రాష్ట్రంలో పరిపాలనపై కూడా మంచి ఫీడ్ బ్యాక్ వచ్చిందని చెప్పారు. గురువారం దిల్లీలో ఏపీ, తెలంగాణ, అండమాన్ రాష్ట్రాల భాజపా ఎంపీలకు ప్రధాని అల్పాహార విందు ఇచ్చారు. 15 మంది ఎంపీలతో సుమారు అరగంటపాటు ఆయన మాట్లాడారు. పెట్టుబడులు ఎక్కువగా ఆంధ్రప్రదేశ్ వైపు వెళుతున్నాయని.. ఇది చాలా మంచి అభివృద్ధి అని మోదీ కితాబిచ్చినట్లు సమాచారం. వైకాపా అధ్యక్షుడు జగన్ ,

పేజి 2లో



## అమరావతిలో కీలక ప్రాజెక్టులకు ఏపీ కేబినెట్ ఆమోదం

- సమావేశం ముగిసిన తర్వాత కేబినెట్ నిర్ణయాలను మంత్రి పార్థసారథి మీడియాకు వివరించారు.
- పురపాలక, పట్టణాభివృద్ధి శాఖలో సమగ్ర నీటి నిర్వహణకు సంబంధించి దాదాపు రూ.9,500 కోట్లతో 506 ప్రాజెక్టులకు పరిపాలన అనుమతులకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది.



## మంత్రి కొండా సురేఖపై నాన్ బెయిలబుల్ వారెంట్ జారీ



హైదరాబాద్: రాష్ట్ర మంత్రి కొండా సురేఖ పై నాంపల్లి ప్రజాప్రతినిధుల కోర్టు నాన్ బెయిలబుల్ వారెంట్ జారీ చేసింది. తనపై మంత్రి సురేఖ అభ్యంతరకర వ్యాఖ్యలు చేశారంటూ భారత రాష్ట్ర సమితి కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ పరువునష్టం కేసు వేసిన సంగతి తెలిసిందే. ఈ కేసులో విచారణకు హాజరుకాకపోవడంతో నాంపల్లి కోర్టు నాన్ బెయిలబుల్ వారెంట్ జారీ చేసింది. తదుపరి విచారణను ఫిబ్రవరి 5కి వాయిదా వేసింది.

## పత్తి రైతులను కేంద్రం ఆదుకోవాలి: ఎంపీ శ్రీకృష్ణ దేవరాయలు



దిల్లీ: మొంథా తుపాను వల్ల తీవ్రంగా నష్టపోయిన పత్తి రైతులను కేంద్ర ప్రభుత్వం ఆదుకోవాలని నరసరావుపేట ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు కోరారు. పేజి 2లో

## ఉత్కంఠ మధ్య.. కళ్యాణదుర్గం మున్సిపాలిటీ తెదేపా కైవసం



2లో

ఉత్కంఠ పరిణామాల మధ్య మున్సిపల్ ఛైర్‌పర్సన్‌గా తలారి గౌతమి ఎన్నికయ్యారు.

## పిన్నెల్లి సోదరులకు రిమాండ్.. నెల్లూరు జైలుకు తరలింపు



వైకాపా మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి , ఆయన సోదరుడు వెంకట్రామిరెడ్డికి మాచర్ల కోర్టు రిమాండ్ విధించింది. తెదేపా నేతల జంట హత్యల కేసులో మాచర్ల అదనపు జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో వారిద్దరూ నేడు లొంగిపోయిన విషయం తెలిసిందే. పేజి 2లో

# తెలంగాణలో బీసీ బిల్లుపై కేంద్రం స్పందించాలి: ఎంపీ చామల



దిల్లీ: తెలంగాణ ప్రజల మనోభావాలను దృష్టిలో ఉంచుకొని బీసీ బిల్లుకు మద్దతు తెలపాలని భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్‌రెడ్డి కేంద్రాన్ని కోరారు. లోక్‌సభ జీరో అవర్‌లో.. బీసీలకు 42శాతం రిజర్వేషన్ల అంశాన్ని ప్రస్తావించారు. "తెలంగాణలో బీసీలకు స్థానిక సంస్థల ఎన్నికలు, విద్య, ఉద్యోగాల్లో 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని మంత్రివర్గం, అసెంబ్లీలో ఏకగ్రీవంగా తీర్మానాన్ని ఆమోదించారు. అనంతరం బీసీ బిల్లును ఆరు నెలల క్రితమే గవర్నర్ వద్దకు పంపినా.. ఇప్పటివరకు నిర్ణయం తీసుకోలేదు. ఓబీసీ వర్గానికి చెందిన నరేంద్ర మోదీ ప్రధానమంత్రిగా ఉన్నారు.. వెంటనే జోక్యం చేసుకుని బీసీ రిజర్వేషన్ల బిల్లులను ఆమోదించాలని కోరుతున్నా" అని ఎంపీ చామల తెలిపారు.

## సర్పంచి ఎన్నికల్లో కాంగ్రెస్ విజయం.. ప్రజల విశ్వాసానికి నిదర్శనం: మహేశ్‌గౌడ్



హైదరాబాద్: రాష్ట్ర వ్యాప్తంగా సర్పంచి ఎన్నికల్లో కాంగ్రెస్ మద్దతుదారుల విజయం.. ప్రజల విశ్వాసానికి నిదర్శనమని తెలంగాణ పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ అన్నారు. పంచాయతీ ఎన్నికల తొలి విడతలో.. కాంగ్రెస్ మద్దతుదారులైన అభ్యర్థులు ఘన విజయం సాధించడంపై హర్షం వ్యక్తం చేశారు. స్థానిక ఎన్నికల్లో సామాజిక న్యాయం స్పష్టంగా కనిపించిందన్నారు. మొదటి విడత ఎన్నికల్లో 90 శాతం కంటే ఎక్కువ స్థానాల్లో కాంగ్రెస్ అనుబంధ అభ్యర్థులే గెలుపొందడం.. కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజల నమ్మకానికి నిదర్శనమని పేర్కొన్నారు. ప్రజల ఆశయాలకు అద్దం పట్టే ఈ ఫలితాలు, ప్రభుత్వంపై వారి అపార నమ్మకాన్ని తిరిగి చాటుతున్నాయని టీపీసీసీ అధ్యక్షుడు విడుదల చేసిన ప్రకటనలో అభిప్రాయపడ్డారు. పంచాయతీ ఎన్నికలను కాంగ్రెస్ అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకున్న నేపథ్యంలో, పార్టీ తరఫున ఎన్నికల పర్యవేక్షణలో కీలక పాత్ర పోషించినట్లు తెలిపారు. నిరంతరం మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, స్థానిక నాయకులను సమన్వయం చేస్తూ గ్రామ స్థాయి వరకు ప్రచార వ్యూహాలు రూపొందించి అమలు చేసిన విధానమే ఈ విజయానికి ప్రధాన కారణమన్నారు. గ్రామీణ స్థాయిలో పార్టీని బలోపేతం చేసే క్రమంలో, ప్రజలను నేరుగా కలిసే పద్ధతి కాంగ్రెస్‌కు మరింత అనుకూలంగా మారిందని అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో రెండు సంవత్సరాల ప్రజాపాలన సంక్షేమం- అభివృద్ధి పథకాలతో ప్రజలకు చేరువైందని, ప్రజా పాలన పట్ల ప్రజల సంతృప్తి పంచాయతీ ఎన్నికల్లో స్పష్టంగా ప్రతిఫలించిందని మహేశ్‌గౌడ్ అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులు.. గ్రామస్థాయి సమస్యలను అర్థం చేసుకుని వాటి పరిష్కారానికి కట్టుబడి పనిచేయడం, గ్రామీణ ఓటర్లలో కాంగ్రెస్‌పై విశ్వాసం పెరిగేందుకు కారణమైందని పేర్కొన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా మైనారిటీలు, దళితులు, గిరిజనులు, మహిళలు, రైతులు, యువత విస్తృతంగా కాంగ్రెస్‌కు మద్దతు తెలపడం, గ్రామ పాలనా వ్యవస్థలో నూతన దిశకు సంకేతం అని వ్యాఖ్యానించారు. ఈ విజయం పార్టీకి మరింత బాధ్యతను పెంచిందని.. గ్రామీణ అభివృద్ధిని మరింత వేగవంతం చేయడానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని హామీ ఇచ్చారు. పంచాయతీ రాజ్ వ్యవస్థను బలోపేతం చేస్తూ ప్రతి గ్రామాన్ని అభివృద్ధి ప్రాధాన్యత కేంద్రంగా మార్చే దిశగా కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు సాగుతుందని తెలిపారు.

## అమరావతిలో కీలక ప్రాజెక్టులకు

# ఏపీ కేబినెట్ ఆమోదం

మొదటి పేజీ తరువాయి

అమరావతి: ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన సచివాలయంలో దాదాపు రెండున్నర గంటల పాటు సాగిన మంత్రివర్గ సమావేశంలో 44 అజెండా అంశాలకు ఆమోదం తెలిపారు. సమావేశం ముగిసిన తర్వాత కేబినెట్ నిర్ణయాలను మంత్రి పార్థసారథి మీడియాకు వివరించారు. పురపాలక, పట్టణాభివృద్ధి శాఖలో సమగ్ర నీటి నిర్వహణకు సంబంధించి దాదాపు రూ.9,500 కోట్లతో 506 ప్రాజెక్టులకు పరిపాలన అనుమతులకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది. రాజధాని అమరావతిలో లోక్‌భవన్, అసెంబ్లీ దర్బార్ హాల్, గవర్నర్ కార్యాలయం, రెండు గెస్ట్ హౌస్‌లు, స్టాఫ్ క్వార్టర్ల నిర్మాణానికి మంత్రివర్గం అంగీకారం లభించింది. సీడ్ యాక్సిస్ రహదారిని 16వ జాతీయ రహదారికి అనుసంధానించే పనులకు రూ.532కోట్ల మేర టెండర్లు పిలిచేందుకు కేబినెట్ ఆమోదముద్ర వేసింది. కుప్పంలో పాలేరు నదిపై చెక్ డ్యాంల నిర్వహణకు పరిపాలన అనుమతులు మంజూరు చేసింది. ఆంధ్రప్రదేశ్ ప్రిజన్స్ అండ్ కరెక్షనల్ సర్వీసెస్ ముసాయిదా బిల్లుపై కేబినెట్‌లో చర్చించారు. ఎస్ఐపీబీలో తీసుకున్న పలు కీలక నిర్ణయాలకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది. రాష్ట్రపెట్టుబడుల ప్రోత్సాహక మండలి సమావేశంలో 26సంస్థల ఏర్పాటుకు సంబంధించి ఆమోదం తెలిపిన దాదాపు రూ.20,444 కోట్ల పెట్టుబడులకు మంత్రివర్గం పచ్చజెండా ఊపింది. వీటి ద్వారా 56వేల పైచిలుకు ఉద్యోగాల కల్పన జరుగనుందని మంత్రి పార్థసారథి తెలిపారు.

# పురపాలక, పట్టణాభివృద్ధి శాఖలో సమగ్ర నీటి నిర్వహణ

మొదటి పేజీ తరువాయి

ఎల్ 1 బిడ్లను ఆమోదించే బాధ్యతను సీఆర్డీఏ కమిషనర్‌కు అప్పగిస్తూ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. అమరావతిలో ఇ 3 రోడ్డు విస్తరణకు ఎల్ 1 బిడ్ ఆమోదానికి అమరావతి డెవలప్‌మెంట్ కార్పోరేషన్ ఎండీకి బాధ్యతలు అప్పగించామన్నారు. సీడ్ యాక్సిస్ రహదారిని 16వ జాతీయ రహదారికి అనుసంధానించే పనులకు రూ.532కోట్ల మేర టెండర్లు పిలిచేందుకు కేబినెట్ ఆమోదముద్ర వేసింది. కుప్పంలో పాలేరు నదిపై చెక్ డ్యాంల నిర్వహణకు పరిపాలన అనుమతులు మంజూరు చేసింది. ఆంధ్రప్రదేశ్ ప్రిజన్స్ అండ్ కరెక్షనల్ సర్వీసెస్ ముసాయిదా బిల్లుపై కేబినెట్‌లో చర్చించారు. ఎస్ఐపీబీలో తీసుకున్న పలు కీలక నిర్ణయాలకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది. రాష్ట్రపెట్టుబడుల ప్రోత్సాహక మండలి సమావేశంలో 26సంస్థల ఏర్పాటుకు సంబంధించి ఆమోదం తెలిపిన దాదాపు రూ.20,444 కోట్ల పెట్టుబడులకు మంత్రివర్గం పచ్చజెండా ఊపింది. వీటి ద్వారా 56వేల పైచిలుకు ఉద్యోగాల కల్పన జరుగనుందని మంత్రి పార్థసారథి తెలిపారు. చిత్తూరు జిల్లా కుప్పంలో పలార్ నదిపై చెక్ డ్యాం నిర్మాణానికి రూ.15.96 కోట్ల నిధులను పెంచే ప్రతిపాదనకు ఆమోదం లభించిందన్నారు. గిరిజన సంక్షేమ పాఠశాలల్లో 417 టీచర్ పోస్టులను అప్‌గ్రేడ్ చేసే ప్రతిపాదనకు కేబినెట్ ఆమోదం తెలిపిందన్నారు. సాంఘిక సంక్షేమం విభాగంలో సామాజిక సేవలో అనుభవం ఉన్న వ్యక్తులను చైర్మన్లు, మెంబర్లుగా నియమించే ప్రతిపాదనకు కేబినెట్ ఓకే చెప్పిందన్నారు. దేశంలో తొలి క్వాంటం కంప్యూటర్ అమరావతిలో ఏర్పాటు చేస్తున్న దృష్ట్యా కీలక ప్రతిపాదనకు ఆమోదం తెలిపామని చెప్పారు. క్వాంటం కంప్యూటింగ్‌లో రూ.1421 కోట్ల రూపాయల పెట్టుబడులకు రాష్ట్ర కేబినెట్ ఆమోదం తెలిపిందన్నారు. 3057 మందికి క్వాంటం అప్లికేషన్స్‌లో శిక్షణ ఇచ్చి ఉద్యోగాలు ఇచ్చే

ప్రతిపాదనలకు కేబినెట్ ఆమోదం చెప్పిందని అన్నారు. క్వాంటం కంప్యూటింగ్ విభాగంలో పెట్టుబడులు పెట్టేందుకు వచ్చిన 11 సంస్థల ప్రతిపాదనలకు ఏపీ కేబినెట్ ఆమోద ముద్ర వేసిందని మంత్రి పార్థసారథి తెలిపారు. క్వాంటం కంప్యూటర్లు తయారు చేయడం కోసం ముందుకు వచ్చిన పలు సంస్థల ప్రతిపాదనలకు, అలాగే క్వాంటం కంప్యూటింగ్ లో శిక్షణ, ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు వచ్చిన ప్రతిపాదనలకు ఆమోదం తెలిపామన్నారు. ఇటీవల ఎస్ఐపీబీ సమావేశంలో తీసుకున్న పలు పెట్టుబడులకు కేబినెట్ ఆమోదం తెలిపిందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 14 సంస్థలకు సంబంధించి 20267 కోట్ల రూపాయల పెట్టుబడులకు కేబినెట్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చిందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా గ్రీన్ ఎనర్జీ ఉత్పత్తి పెంచడాన్ని సీఎం చంద్రబాబు ప్రతిష్టాత్మకంగా తీసుకున్నారన్నారు. విద్యుత్ చార్జీలను రూ. 5.12 నుంచి 4 రూపాయలకు తీసుకురావాలన్నది సీఎం లక్ష్యమని చెప్పారు. దీని కోసం రాష్ట్రంలో సోలార్ విద్యుత్ ఉత్పత్తి కోసం పలు సంస్థల ప్రతిపాదనలను కేబినెట్ ఆమోదించిందన్నారు. కృష్ణపట్నం పోర్టులో 4731 ఎకరాలు మల్టీ ప్రాడక్ట్ సెజ్ ఏర్పాటు కోసం 2010లో ల్యాండ్ కొనుక్కున్నారని.. అక్టోబర్ 2019లో గత ప్రభుత్వం ఈ భూ కేటాయింపులను రద్దు చేసిందన్నారు. దీన్ని కోర్టు కొట్టి వేయడం వల్ల ప్రాజెక్టు పదేళ్లు ఆలస్యమైనందున పెనాల్టీని రద్దు చేస్తూ కేబినెట్ నిర్ణయం తీసుకుందన్నారు. 3 ఏళ్లలో తొలిదశ ప్రాజెక్టు నిర్మాణాన్ని ప్రారంభిం చాలని సమయం ఇస్తూ నిర్ణయం తీసుకున్నట్లు చెప్పారు. మహిళల ప్రపంచ కప్ గెలుపులో విశేష ప్రతిభ చూపిన రాష్ట్ర క్రీడాకారిణి శ్రీ చరణికి ప్రోత్సాహకం ఇవ్వాలని కేబినెట్‌లో నిర్ణయం తీసుకున్నామన్నారు. శ్రీ చరణికి రూ.2.5 కోట్ల నగదు, విశాఖపట్నంలో 500 గజాలు ఇంటి స్థలం ఇవ్వాలని నిర్ణయించినట్లు పార్థసారథి చెప్పారు. గ్రాడ్యుయేషన్ పూర్తయ్యాక గ్రూప్ 1 ఉద్యోగం ఇచ్చే ప్రతిపాదనకు మంత్రి వర్గం ఆమోదం తెలిపిందని చెప్పారు. పీఎం సూర్యఘర్ కింద ఇంటిపై సోలార్ ప్యానళ్లు ఏర్పాటు చేసుకునే బీసీలకు అదనంగా సబ్సిడీ ఇవ్వాలని నిర్ణయించామన్నారు. కేంద్రం ఇచ్చే సబ్సిడీకి అదనంగా రాష్ట్ర ప్రభుత్వం రూ.20 వేల అదనపు సబ్సిడీ ఇవ్వాలని నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. 200 యూనిట్ల వరకు విద్యుత్ వినియోగం కలిన బీసీ వినియోగదారులకు రూ.20 వేల సబ్సిడీ ఇవ్వాలని నిర్ణయించామన్నారు. రూ.5445 కోట్ల అంచనా బడ్జెట్‌తో పీఎం సూర్యఘర్ ప్రాజెక్టును రాష్ట్రంలో అమలు చేయాలని మంత్రివర్గం నిర్ణయించినట్లు మంత్రి చెప్పారు. ఃరాష్ట్రంలో రెవెన్యూ రికార్డుల ట్యాంపరింగ్ విషయంలో ప్రజలు ఇబ్బందులు పడుతున్నట్లు సీఎం తెలిపారన్నారు. ఏడాది కాలంలోనే రెవెన్యూ సమస్యలన్నింటినీ పూర్తిగా పరిష్కరించాలని రెవెన్యూ విభాగాన్ని సీఎం ఆదేశించారని తెలిపారు. 22 ఏ , మ్యుటేషన్, రీ సర్వే సమస్యలన్నింటినీ పూర్తిగా పరిష్కరించాలని.. ఆపై రెవెన్యూ రికార్డులన్నింటినీ బ్లాక్ చైన్ టెక్నాలజీ , క్లౌడ్‌లో సేవ్ చేయాలని సీఎం సూచించినట్లు తెలిపారు. తద్వారా రెవెన్యూ రికార్డులు ట్యాంపరింగ్ కాకుండా శాశ్వత పరిష్కారం కల్పించాలని సీఎం ఆదేశించినట్లు మంత్రి పార్థసారథి పేర్కొన్నారు.

## పత్తి రైతులను కేంద్రం ఆదుకోవాలి: ఎంపీ శ్రీకృష్ణ దేవరాయలు

మొదటి పేజీ తరువాయి

గురువారం లోక్‌సభలో ఆయన మాట్లాడుతూ.. రంగు మారిన, తేమశాతం ఎక్కువ ఉన్న పత్తిని సీసీఐ కొనేలా చూడాలని కేంద్రానికి విజ్ఞప్తి చేశారు. "మొంథా తుపాను కారణంగా రాష్ట్రంలో 1.8లక్షల ఎకరాల్లో పత్తి పంట తీవ్రంగా ప్రభావితమైంది. పల్నాడు, గుంటూరు, కృష్ణా జిల్లాల్లో 1.25 లక్షల టన్నుల పత్తి దెబ్బతింది. పత్తి కొనుగోళ్లకు సీసీఐ నిబంధనల వల్ల రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కొనుగోలు కేంద్రాల్లో స్లాట్లు పెంచాలి. కోటా విధానంతో జిన్నింగ్ మిల్లులు పత్తిని ప్రాసెస్ చేయలేకపోతున్నాయి" అని ఎంపీ తెలిపారు.

# ఉత్కంఠ మధ్య..

## కళ్యాణదుర్గం మున్సిపాలిటీ తెదేపా కైవసం

మొదటి పేజీ తరువాయి

కళ్యాణదుర్గం: అనంతపురం జిల్లా కళ్యాణదుర్గం మున్సిపాలిటీని తెదేపా కైవసం చేసుకుంది. ఉత్కంఠ పరిణామాల మధ్య మున్సిపల్ ఛైర్‌పర్సన్‌గా తలారి గౌతమి ఎన్నికయ్యారు. గురువారం ఉదయం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో ఎన్నిక నిర్వహించారు. మొత్తం 24 మంది కౌన్సిలర్లు ఉండగా.. వైకాపా నుంచి 11 మంది, తెదేపా నుంచి 11 మంది హాజరయ్యారు. ఈ నేపథ్యంలో ఎక్స్‌అఫీషియో సభ్యులు కీలకంగా మారారు. ఎక్స్‌అఫీషియో సభ్యులుగా ఉన్న ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ, ఎమ్మెల్యే సురేంద్రబాబు గౌతమికి మద్దతు ఇచ్చారు. దీంతో 13 మంది మద్దతుతో ఆమె ఛైర్‌పర్సన్‌గా ఎన్నికయ్యారు.

మాచవరం ఎంపీపీ పదవినీ..

మరోవైపు పల్నాడు జిల్లా మాచవరం ఎంపీపీ పదవిని తెదేపా కైవసం చేసుకుంది. ఎంపీపీగా పిల్లుట్ల గ్రామానికి చెందిన ఎంపీటీసీ కొక్కెర అంజమ్మ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. గతంలో మొత్తం 15 మంది ఎంపీటీసీ సభ్యులు గెలుపొందగా.. ఒకరు చనిపోయారు. మిగిలిన 14 మందిలో 11 మంది నేటి సమావేశానికి హాజరయ్యారు. వీరిలో ఆరుగురు తెదేపా అభ్యర్థికి మద్దతు ఇవ్వడంతో ఎంపీపీగా అంజమ్మ ఎన్నికయ్యారు.

# అమిత్ షా ఆందోళనగా కనిపించారు: రాహుల్ గాంధీ

మొదటి పేజీ తరువాయి

కేంద్ర హోంమంత్రి అమిత్ షా నిన్న కంగారుగా కనిపించారని కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ అన్నారు . ఆయన వాడిన భాష కూడా సరిగా లేదని విమర్శించారు. ఎన్నికల సంస్కరణలపై బుధవారం లోక్‌సభలో జరిగిన చర్చలో అమిత్ షా మాట్లాడిన సంగతి తెలిసిందే. ఆ ప్రసంగాన్ని ఉద్దేశించే గురువారం రాహుల్ మీడియాతో మాట్లాడారు.

"నిన్న అమిత్‌షాజీ ఆందోళనగా కనిపించారు. ఆయన వాడిన భాష కూడా సరిగా లేదు. చేతులు వణుకుతూ కనిపించాయి. ఏ ప్రశ్నకు కూడా నేరుగా సమాధానం చెప్పలేదు. అలాగే వేటికీ ఆధారం చూపించలేదు. మీడియా ముందు నేను చేసిన వ్యాఖ్యలన్నింటిని పార్లమెంట్‌లో చర్చిద్దామని ఆయనకు సవాలు విసిరాను. కానీ ఆయన నుంచి ఎలాంటి సమాధానం రాలేదు" అని రాహుల్ అన్నారు. బుధవారం లోక్‌సభలో జరిగిన చర్చలో అమిత్ షా 90 నిమిషాల పాటు మాట్లాడారు. విపక్షనేత రాహుల్‌గాంధీ చేస్తున్న ఆరోపణల్ని తోసిపుచ్చారు. ఓటు చోరీకి పాల్పడిన పార్టీ కాంగ్రెస్ అని, ఎన్నికల్లో ఆ పార్టీ ఓటమికి కారణం నాయకత్వ లోపమేనని దుయ్యబట్టారు. చరిత్ర గురించి తాము మాట్లాడితే కాంగ్రెస్‌కి కోపం వచ్చేస్తుందని, చరిత్రే లేకుండా ఏ సమాజమైనా ఎలా ముందుకువెళ్తుందని ప్రశ్నించారు.

**రాహుల్ హిట్ అండ్ రన్ ఫార్ములా..**

పార్లమెంట్‌లో ప్రధాని మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా మాట్లాడుతున్నప్పుడల్లా రాహుల్ బయటకు వెళ్లిపోతారని కేంద్ర మంత్రి గిరిరాజ్ సింగ్ విమర్శించారు. రాహుల్ గాంధీ హిట్ అండ్ రన్ ఫార్ములాను అనుసరిస్తున్నారని, ఇదేనా ఆయన దృష్టిలో ప్రజాస్వామ్యమంటే..? అని ప్రశ్నించారు. భవిష్యత్తులో అయినా ఆయన ఆ అలవాటును మానేస్తారని అనుకుంటున్నానని చెప్పారు.

# పలు రాష్ట్రాల్లో ఎస్ఐఆర్ గడువును పొడిగించిన ఈసీ

మొదటి పేజీ తరువాయి

తొమ్మిది రాష్ట్రాలు, మూడు కేంద్ర పాలిత ప్రాంతాల్లో కొనసాగుతున్న ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణకు సంబంధించి ఎన్నికల సంఘం తాజా అప్‌డేట్ ఇచ్చింది. వీటిలో తమిళనాడు, గుజరాత్, మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్, ఉత్తర్‌ప్రదేశ్ సహా అండమాన్ నికోబార్ దీవుల్లో ఈ గడువును పొడిగించింది. పశ్చిమబెంగాల్, రాజస్థాన్, లక్షద్వీప్, గోవాల్లో మాత్రం ఈ గడువు నేటితో ముగిసింది.

తమిళనాడు, గుజరాత్‌లలో డిసెంబర్ 14వరకు, మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్, అండమాన్ నికోబార్ దీవులకు డిసెంబర్ 18వరకు, ఉత్తర్ ప్రదేశ్‌లో డిసెంబర్ 26 వరకు గడువు పెంచుతున్నట్లు ఎన్నికల సంఘం వెల్లడించింది. వీటికి అనుగుణంగా సవరణ జాబితా ప్రచురణ తేదీలు కూడా మార్చినట్లు తెలిపింది.

## 'డిసెంబరు 3న అనుకోని ఘటనలు'.. ఇండిగో బోర్డ్ ఛైర్మన్ ఏమన్నారంటే..!

మొదటి పేజీ తరువాయి

ఇండిగో సర్వీసుల అంతరాయంపై సంస్థ 'బోర్డ్ ఆఫ్ డైరెక్టర్స్' ఛైర్మన్ విక్రమ్ సింగ్ మెహతా స్పందించారు. ఇటీవల చోటుచేసుకున్న పరిణామాలపై క్షమాపణలు చెప్పారు. ఈ వ్యవహారానికి సంబంధించిన ప్రతి అంశాన్నీ పరిశీలిస్తామని ఓ వీడియో ప్రకటనలో తెలిపారు."డిసెంబర్ 3న ఊహించని వరుస ఘటనలు చోటుచేసుకున్నాయి. ఇవి కాస్త పెద్దఎత్తున విమానాల రద్దుకు దారితీశాయి. వేలాది మంది ప్రయాణికులు చిక్కుకుపోయారు. ఇది ఎంత బాధ కలిగించిందో తెలుసు. మమ్మల్ని క్షమించండి. మీ అంచనాలను అందుకోలేకపోయాం. జరిగిన దానికి చింతిస్తున్నాం. భవిష్యత్తులో ఇటువంటి పరిస్థితులు పునరావృతం కాకుండా దిద్దుబాటు చర్యలు తీసుకుంటాం. దీని కోసం మేనేజ్‌మెంట్‌తో కలిసి పనిచేసేందుకు, సమస్య మూలాలను గుర్తించేందుకు బయటి నుంచి సాంకేతిక నిపుణులను చేర్చుకోవాలని బోర్డు నిర్ణయించింది" అని మెహతా తెలిపారు."గత వారం రోజులుగా ఇండిగో (%×అ౦అస్త్రశీ%)పై అనేక విమర్శలు వస్తున్నాయి. కొన్ని న్యాయంగా ఉన్నాయి.. మరికొన్ని లేవు. మా ప్రయాణికులకు, ప్రభుత్వానికి, భాగస్వామ్య పక్షాలకు, ఉద్యోగులకు సమాధానం చెప్పాల్సి ఉంది. ఏం తప్పు జరిగిందో ప్రతి కోణం నుంచి క్షుణ్ణంగా పరిశీలిస్తాం. దాని నుంచి పాఠాలు నేర్చుకుంటాం" అని చెప్పారు.

గత వారం నుంచి ఇండిగో కార్యకలాపాల్లో తీవ్ర అంతరాయం ఏర్పడిన విషయం తెలిసిందే. వేలాది విమానాలు రద్దయ్యాయి. బుధవారం సైతం 220 విమానాలు రద్దయ్యాయి. అయితే.. పరిస్థితులు సాధారణ స్థితికి చేరుకున్నట్లు సంస్థ సీఈవో పీటర్ ఎల్బర్స్ ఇప్పటికే ప్రకటించారు. మరోవైపు.. సంస్థ కార్యకలాపాలను పర్యవేక్షించేందుకు ఎనిమిది మంది సభ్యులతో డీజీసీఏ ఓ బృందాన్ని ఏర్పాటు చేసింది. అదేవిధంగా సంస్థ సీఈవోను ఈ నెల 11న తమ ముందు హాజరుకావాలని ఆదేశాలు జారీ చేసింది.

# జగన్ విమర్శలపై భాజపా దీటుగా కౌంటర్ ఇవ్వాలి: ప్రధాని మోదీ

మొదటి పేజీ తరువాయి

ఆయన పార్టీ సోషల్ మీడియాలో చేస్తున్న విమర్శలకు భాజపా కూడా దీటుగా కౌంటర్ ఇవ్వాలని ప్రధాని దిశానిర్దేశం చేశారు.

తెలంగాణ ఎంపీలపై ఆగ్రహం!

"తెలంగాణలో ప్రతిపక్ష పాత్ర కూడా పోషించడం లేదు. మంచి టీమ్‌ని పెట్టుకుని సమర్థంగా ఎదుర్కోవడానికి సమస్యేంటి? రాష్ట్రంలో పార్టీ గ్రాఫ్ పెరగడానికి మంచి అవకాశం ఉన్నా దాన్ని ఉపయోగించుకోవడంలో విఫలమవుతున్నారు" అని మోదీ ఆగ్రహం వ్యక్తం చేసినట్లు సమాచారం. జాతీయ పరిణామాలపై తెలుగు ఎంపీలు యాక్టివ్‌గా ఉండాలని, పలు రాష్ట్రాల్లో పర్యటించి ఆయా అంశాలను ప్రజల దృష్టికి తీసుకెళ్లే ప్రయత్నం చేయాలని ఆయన సూచించారు.

## పిన్నెల్లి సోదరులకు రిమాండ్.. నెల్లూరు జైలుకు తరలింపు

మొదటి పేజీ తరువాయి

న్యాయస్థానం వారికి 14 రోజుల రిమాండ్ విధించింది. నిందితులను నెల్లూరు జిల్లా జైలుకు తరలించనున్నారు. ఈ ఏడాది మే 24న మాచర్ల నియోజకవర్గం వెల్దుర్తి మండలం గుండ్లపాడు గ్రామానికి చెందిన తెదేపా నేతలు జవ్విశెట్టి వెంకటేశ్వరరావు, జవ్విశెట్టి కోటేశ్వరరావు హత్యకు గురయ్యారు. ఈ కేసులో పిన్నెల్లి సోదరులపై కేసు నమోదైంది. ఏ6, ఏ7గా వారిని చేర్చారు. అయితే ముందస్తు బెయిల్ పిటిషన్ హైకోర్టులో రద్దవడంతో సుప్రీంకోర్టుకు వెళ్లారు. అక్కడ కూడా రద్దవడం, రెండు వారాల్లో లొంగిపోవాలని సుప్రీంకోర్టు సూచించింది. ఈ నేపథ్యంలో పిన్నెల్లి సోదరులు గురువారం మాచర్ల కోర్టులో లొంగిపోయారు.

# మంచిర్యాల జిల్లాలో ప్రశాంతంగా కొనసాగిన మొదటి విడత పంచాయితీ ఎన్నికలు,

- మంచిర్యాల జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్,

జనసముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి సిరిపురం మధుకర్ డిసెంబర్ 11, 2025:





2వ సాధారణ గ్రామ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో గురువారం మొదటి విడత సర్పంచ్, వార్డు సభ్యుల ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో కొనసాగాయని మంచిర్యాల జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. గురువారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో ఏర్పాటు చేసిన సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల వెబ్ కాస్టింగ్ ద్వారా పోలింగ్ సరళి, కౌంటింగ్ ప్రక్రియను మంచిర్యాల జిల్లా అదనపు ఎన్నికల అధికారి, జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వర్ రావు తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, మాట్లాడుతూ 2వ సాధారణ పంచాయతీ ఎన్నికలు- 2025 మొదటి విడతలో మంచిర్యాల జిల్లాలోని జన్నారం, దండేపల్లి, లక్షెట్టిపేట, హాజీపూర్ మండలాలలో సర్పంచ్, వార్డు సభ్యుల స్థానాలకు పోలింగ్, కౌంటింగ్ ప్రక్రియ ప్రశాంతంగా జరిగిందని తెలిపారు. మంచిర్యాల జిల్లాలో గుర్తించిన 24 సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలపై ప్రత్యేక దృష్టి సారించి వెబ్ కాస్టింగ్ ద్వారా పర్యవేక్షించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల విభాగం అధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు,

# మంచిర్యాల జిల్లాలో మొదటి విడత ఎన్నికల ప్రక్రియ పూర్తి,

- మంచిర్యాలజిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్,

జన సముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి సిరిపురం మధుకర్ డిసెంబర్ 11, 2025:





2వ సాధారణ గ్రామ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో మంచిర్యాల జిల్లాలో మొదటి విడత ఎన్నికల ప్రక్రియ పూర్తి చేయడం జరిగిందని మంచిర్యాల జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. గురువారం జిల్లాలోని హాజీపూర్ మండలంలోని దొనబండ, సబ్బెపల్లి గ్రామాలలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలు, పెద్దంపేట గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో ఏర్పాటుచేసిన కౌంటింగ్ కేంద్రాలను హాజీపూర్ మండల తహసిల్దార్ శ్రీనివాస్ రావు దేశ్ పాండే తో, కలిసి సందర్శించి ఓట్ల లెక్కింపు ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా మంచిర్యాల జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్, మాట్లాడుతూ మంచిర్యాల జిల్లాలో గ్రామ పంచాయతీ ఎన్నికలు పకడ్బందీగా జరిగేందుకు పూర్తి స్థాయిలో చర్యలు తీసుకోవడం జరిగిందని తెలిపారు. మొదటి విడతలో భాగంగా జిల్లాలోని జన్నారం, దండేపల్లి, లక్షెట్టిపేట, హాజీపూర్ మండలాలలో ఏకగ్రీవం అయిన స్థానాలను మినహాయించి మిగిలిన 81 గ్రామపంచాయతీ సర్పంచ్, 514 వార్డు సభ్యుల స్థానాలకు ఎన్నికలు నిర్వహించడం జరిగిందని తెలిపారు. ప్రస్తుతం ప్రత్యేక అధికారుల పాలన కొనసాగుతుండగా ఎన్నికల అనంతరం గెలుపొందిన అభ్యర్థులు పదవీ బాధ్యతలు స్వీకరిస్తారని తెలిపారు. మొదటి విడత ఎన్నికల ప్రక్రియలో సూక్ష్మ పరిశీలకులు, ఫ్లయింగ్ స్క్వాడ్, మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, పోలింగ్, పోలీస్ సిబ్బంది సమన్వయంతో సమర్థవంతంగా విధులు నిర్వహించారని తెలిపారు. 80.04 శాతం ఓటింగ్ జరిగిందని, మంచిర్యాల జిల్లాలో ఎలాంటి అవకతవకలకు అవకాశం లేకుండా పారదర్శకమైన ఎన్నికలు నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఈ నెల 14, 17 తేదీలలో జరగనున్న 2వ, 3వ విడతల ఎన్నికలను అధికారులు ప్రశాంత వాతావరణంలో జరిగే విధంగా సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# జోరుగా ఇంటింటి ప్రచారం..

- స్థానిక సమస్యలే ప్రధాన ఎజెండా..
- ఒక్కసారి ఆశీర్వదించండి అభివృద్ధి చేసి చూపిస్తా..
- సర్పంచ్ అభ్యర్థి బానోత్ లింగ్య నాయక్..

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ డిసెంబర్ 11



మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండల పరిధిలోని కోయగూడెం చుంచు బంధం తండాలో సర్పంచ్ అభ్యర్థి లింగ్య నాయక్ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా లింగ్య నాయక్ మాట్లాడుతూ, గత ప్రభుత్వాలు బయ్యారం మండలం ఏజెన్సీ ప్రాంతాన్ని పూర్తిగా నిర్వీర్యం చేశారని అభివృద్ధి విషయంలో నిమ్మకు నీరు ఎత్తినట్టు వ్యవహరించారని మండిపడ్డారు. గతంలో జరిగిన అభివృద్ధి చూడండి ప్రస్తుతం జరుగుతున్న అభివృద్ధి చూడండి అంటూ ఓటర్లను ప్రసన్నం చేసుకుంటున్నారు. గత పాలనలో ప్రజల అనేక ఇబ్బందులు పడి విసిగి వేసారి పోయారని నిరుద్యోగులకు ఉపాధి హామీ కల్పించడంలో విఫలమయ్యారని అలాగే గ్రూప్ వన్ గ్రూప్ 2 లీకేజీలతో కాళేశ్వరం లాంటి ప్రాజెక్టుతో అవినీతికి పాలు పై ప్రజలను చితికరానికి గురయ్యారని వారు మండిపడ్డారు. మళ్లీ బి ఆర్ ఎస్ ని గెలిపిస్తే అభివృద్ధి కుంటుపడుతుందని కాబట్టి మీ దగ్గరికి వచ్చి కల్లబొల్లి కబుర్లు చెప్పే బిఆర్ఎస్ నాయకులను తరిమి కొట్టాలని పేర్కొన్నారు. రాష్ట్రంలో లాగా స్థానిక గ్రామాలలో కూడా ప్రజా ప్రభుత్వం ప్రజల ఆశీర్వాదం ద్వారా ఏర్పడితే ఈ ప్రభుత్వంలో అభివృద్ధి వైపు పరుగులు పెడుతుందని సంక్షేమ పథకాలు అందరికి అందుతాయని ఇందిరమ్మ రాజ్యాన్ని మరల పునరావృతం చేయవచ్చు అని ప్రభుత్వం అని తెలియజేశారు. ప్రస్తుతం జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో మమ్మల్ని స్థానిక సర్పంచులుగా ఎన్నుకుంటే గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసి ప్రభుత్వానికి మన గ్రామాన్ని బహుమతిగా ఇస్తామని వారు పేర్కొన్నారు. భవిష్యత్తులో మరింత అభివృద్ధి మరిన్ని పథకాలు కేవలం ప్రజా ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని వారు తెలియజేశారు..

## మహబూబాబాద్ జిల్లా గూడూరు మండలంలో తొలి విడత గ్రామపంచాయతి ఎన్నికల సరళిని పరిశీలించిన

- మహబూబాబాద్ జిల్లా ఎస్పీ డా. శబరీష్...

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ డిసెంబర్ 11



మహబూబాబాద్ జిల్లా గూడూరు మండలంలోని 41 గ్రామపంచాయతీల మొదటి విడత ఎన్నికలు ఈరోజు ఉదయం 7 గంటలకు ప్రారంభం కాగా ఓటర్లు ఉత్సాహంగా పోలింగ్ కేంద్రాలకు తరలి వస్తున్నట్లు ఎస్పీ తెలిపారు. ప్రతి పోలింగ్ కేంద్రం వద్ద ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేసినట్టు ఎస్పీ తెలిపారు. అధికారులు సిబ్బంది అప్రమత్తం గా ఉండాలన్నారు. అదనపు ఫోర్స్‌ను కూడా మోహరించినట్లు వెల్లడించారు. పోలింగ్ కేంద్రాలను అధికారులు పర్యవేక్షిస్తూ, ప్రజలు స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకునేలా చర్యలు తీసుకున్నట్లు ఎస్పీ తెలిపారు.

## జిల్లా కలెక్టర్ ని కలిసిన వ్యాస స్కూల్ విద్యార్థుల బృందం..

ఖానాపూర్ నియోజకవర్గం జన సముద్రం న్యూస్ డిసెంబర్ 11



ఇటీవల ఉత్తమ కలెక్టర్ గా అవార్డు అందుకున్న ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షి షా ని ఇంద్రవెల్లి వ్యాస స్కూల్ విద్యార్థుల బృందం కలిసి పుష్పగుచ్ఛం ఇచ్చి శుభాకాంక్షలు తెలిపారు.. ఈ సందర్బంగా కలెక్టర్ విద్యార్థులతో స్టడీస్ గురించి, విద్యార్థుల ఆరోగ్యం గురించి మరియు చలికాలం లో పిల్లలు తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి వివరిస్తూ పిల్లలతో చాలా సేపు సరదాగా సంభాషించారు.. ఈ కార్యక్రమం లో వ్యాస గ్రూప్ స్కూల్స్ చైర్మన్ వినోద్ నాయక్ మరియు టీచర్లు జాహ్నవి, తిరుమల, సిబ్బంది మహేష్,రామేశ్వర్, జైపాల్ తదితరులు పాల్గొన్నారు...

# బడితండా - కేసముద్రం మున్సిపాలిటీ

- దాతృత్వం చాటిన చిలువేరు సమ్మయ్య గౌడ్...
- దహన సంస్కారాలకు ఆర్థిక సహాయం అందజేసిన సమ్మిగౌడ్ ఫౌండేషన్ అధినేత..

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ డిసెంబర్ 11 మహబూబాబాద్ జిల్లా






కేసముద్రం మున్సిపాలిటీ బడి తండాకి చెందిన భానోత్ మంగని-బాలు ల కుమారుడు చికెన్ సెంటర్లో పనిచేసే కడు బీదవాడైన బానోత్ సందీప్ గురువారం మృతి చెందారు.. ఈ నేపథ్యంలో దహన సంస్కారాలకు ఆ నిరుపేద కుటుంబం ఇబ్బంది పడుతున్నారని స్థానిక యువకులు దుష్యంత్ నాయక్ సమ్మయ్య గౌడ్ దృష్టికి తీసుకెళ్లారు. వెంటనే స్పందించిన చిలువేరు సమ్మయ్య గౌడ్ వెంటనే బడితండా బాధితుడి ఇంటికి చేరుకొని సందీప్ పార్థివ దేహానికి పూలమాలలతో నివాళు లర్పించారు.. బాధితుడి కుటుంబాన్ని ఓదార్చి ధైర్యం చెప్పారు. మృతుడి కుటుంబానికి అన్ని వేళల అండగా ఉంటానని దహన సంస్కారాలకు నాలుగు వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నిరుపేద కుటుంబాలు ఏ కష్టంలో ఉన్న తన దృష్టికి తీసుకువస్తే తన వంతు సాయంగా సహాయం చేస్తానని తెలిపారు. నిరుపేద కుటుంబాల పట్ల చిలువేరు సమ్మయ్య గౌడ్ చూపుతున్న దాతృత్వానికి తండావాసులు సమ్మిగౌడ్ ను ఈ సందర్భంగా అభినందించారు..

# సర్పంచ్ ఎన్నికల మొదటి విడత

జనసముద్రం న్యూస్ డిసెంబర్ 11 రాజన్న సిరిసిల్ల జిల్లా రూరల్ రిపోర్టర్ రెడ్డిమల్ల నర్సయ్య



ప్రశాంత వాతావరణంలో జరుగుతున్న మొదటి విడత గ్రామపంచాయతీ ఎన్నికలు జిల్లా ఎస్పీ
జిల్లాలో మొదటి విడత గ్రామపంచాయతీ ఎన్నికలు ప్రశాంతంగా జరుగుతున్నట్లుగా జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే తెలిపారుఎన్నికలు జరుగుతున్న పలు పోలింగ్ కేంద్రాలను సందర్శించి పోలింగ్ కేంద్రాల వద్ద విధులు నిర్వహిస్తున్న అధికారులకు సిబ్బందికి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఓటర్లు స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకునేల భద్రత పరమైన పలు సూచనలు చేశారు

మొదటి విడత గ్రామపంచాయతీ ఎన్నికలు శాంతియుత వాతావరణంలో ఎక్కడా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేసినట్లు తెలిపారు పెట్రోలింగ్ వాహనాలు ప్రత్యేక పోలీసు బృందాలు నిరంతరం పర్యటిస్తూ శాంతిభద్రతలను పర్యవేక్షిస్తున్నారని తెలిపారు.

# గ్రామ అభివృద్ధి కావాలి అంటే కాంగ్రెస్ అభ్యర్థులు భారీ మెజారిటీ తో గెలవాలి





కుంభం కీర్తి రెడ్డి

జన సముద్రం న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా:

భువనగిరి మండలం వివిధ గ్రామ లలో ప్రచారం లో భాగంగా భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి గారి కుమార్తె కుంభం కీర్తి రెడ్డి గారు ప్రచారం లో పాల్గున్నారు ఈ సందర్బంగా వారు మాట్లాడు తు గ్రామ అభివృద్ధి చెందాలి అంటే కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ లను భారీ మెజారిటీ తో గెల్పించాలి అని పిలపు ఇచ్చారు ఈ కార్యక్రమం లో గ్రంధాలయం చైర్మన్ అవైస్ చిస్తీ గారు మాజీ మున్సిపల్ చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు బర్రె జహంగీర్ కృష్ణ రెడ్డి వివిధ గ్రామ ల సర్పంచ్ అభ్యర్థులు పాల్గున్నారు.

# గొల్లపల్లి చెరువుకు శుభ్రమైన జీవన్‌దాయకం మత్స్యకారుల ఆదరాభిమానాల్ని కాపాడే సంకల్పం

- చెరువు రక్షణకు శుభ్రతే తొలి అడుగు అభివృద్ధికి బాధ్యతే మహాధర్మం
- గొల్లపల్లి సర్పంచ్ అభ్యర్థి రాజ్యలక్ష్మి అరుణ్



జగిత్యాల డిసెంబర్ 11 జన సముద్రం జిల్లా ప్రతినిధి

గొల్లపల్లి గ్రామ ప్రజలు ఎన్నాళ్లుగానో ఎదుర్కొంటున్న ఒక ప్రధాన సమస్య, ఇటీవల మరింత తీవ్ర రూపం దాల్చింది. గ్రామంలోని వివిధ మురికి కాలువల నుంచి మోర్ల ద్వారా వర్షాల సమయంలో చెరువులోకి నేరుగా చేరుతున్న మురికి నీరు అక్కడి సహజ వాతావరణాన్ని చెడగొడుతూ, చెరువు ఆరోగ్యాన్ని దెబ్బ కొడుతోంది. ఒకప్పుడు స్వచ్ఛమైన నీటితో కళకళలాడే ఈ చెరువు, ప్రస్తుతం కలుషిత నీటి ప్రభావంతో ఆవేదనలో ఉంది. ముఖ్యంగా చెరువులో పెంచే చాపలపై ఈ కాలుష్యం తీవ్ర ప్రభావం చూపుతోంది. మురికి నీరు చేరడం వల్ల చాపలు సరిగా పెరగకపోవడం, పెద్ద సంఖ్యలో చాపలు అకస్మాత్తుగా చనిపోవడం వంటి సమస్యలు వరుసగా సంభవిస్తున్నాయి.

ఈ పరిస్థితి అత్యంత బాధాకరం ఎందుకంటే చెరువు ఆధారంగా జీవనం నడిపే మత్స్యకారుల కుటుంబాలు పెద్ద నష్టాన్ని ఎదుర్కొంటున్నారు. మత్స్యకారుల కష్టపడి ప్రతిదినం సాగించే వృత్తిని ఈ కాలుష్యం అడ్డుకుంటోంది. చెరువు శుద్ధి లేకపోతే, వారి జీవనోపాధి పూర్తిగా సంక్షోభంలో పడిపోతుందని ఆందోళన రోజురోజుకూ పెరుగుతోంది.

ఈ నేపథ్యంలో గొల్లపల్లి గ్రామ సర్పంచ్ పదవికి పోటీ చేస్తున్న కుంభార్కర్ రాజ్యలక్ష్మి%-%అరుణ్ ప్రజలకు ఇచ్చిన ఒక ముఖ్యమైన హామీ స్థానికుల ఆశలకు కొత్త వెలుగును తెచ్చింది. చెరువు మత్తడి వద్దకు చేరే ఈ మురికి కాలువల నీటిని వేరే దారిలో మళ్లించి, చెరువులోకి ఏ విధంగానూ కలవకుండా పూర్తిస్థాయి చర్యలు తీసుకుంటానని ఆమె ప్రకటించారు. చెరువును శాశ్వతంగా రక్షించేందుకు మురికినీటి ప్రవాహాలపై శాస్త్రీయ పద్ధతిలో నియంత్రణ చర్యలు తీసుకుని, చెరువులోని నీటి నాణ్యతను మెరుగుపర్చేందుకు గ్రామ పంచాయతీ తరఫున ప్రత్యేక ప్రణాళికలు అమలు చేస్తానని ఆమె స్పష్టమైన మాట ఇచ్చారు.

చెరువు శుభ్రత అంటే కేవలం నీరును రక్షించడం మాత్రమే కాదు దాని మీద ఆధారపడిన వందలాది మత్స్యకారుల జీవనాధారాన్ని కాపాడడం. రాజ్యలక్ష్మి అరుణ్ చెరువును రక్షించడమే మొదటి కర్తవ్యమని, మత్స్యకారులకు పూర్తి మద్దతుగా నిలబడతామని గ్రామ ప్రజలతో ఆమె చెప్పిన వాగ్దానం అభివృద్ధికి మార్గదర్శకంగా భావించబడుతోంది.

గొల్లపల్లి చెరువు మళ్లీ శుభ్రమై, చాపలు పుష్కలంగా పెరిగి, మత్స్యకారుల ఇళ్లలో వెలుగు నిండే రోజులను తెచ్చేందుకు గ్రామం సమైక్యంగా ముందుకు రావాలని, బాధ్యతగల నాయకత్వాన్ని ఎంపిక చేసుకోవాలని ప్రజలు భావిస్తున్నారు. శుభ్రమైన చెరువు ౹ బలమైన భవిష్యత్తు అనే భావనతో, ఈ ఎన్నికల్లో అభివృద్ధిని కోరుకునే ప్రతి ఓటు ఎంతో విలువైనదిగా మారింది.

# ఎన్నికలలో అత్యుత్సాహంగా పోలీసుల పనితీరు

- విలేకరుల ఫోన్ దౌర్జన్యంగా లాక్కున్న పోలీసులు
- విలేకరులు అయితే ఏందని పోలింగ్ కేంద్రాల వద్దకు రానివ్వని పోలీసులు
- కొలిమికుంట పోలింగ్ కేంద్రం వద్ద వికలాంగులకు సౌకర్యాలు లేక ఇబ్బందులు
- పోలింగ్ కేంద్రాల వద్ద కనీస సౌకర్యాలు కల్పించని అధికారులు

చొప్పదండి, డిసెంబరు11(జనసముద్రం న్యూస్):

మండలంలో గురువారం నిర్వహించిన సర్పంచ్ ఎన్నికలలో పోలింగ్ కేంద్రాల వద్ద పోలీసులు అత్యుత్సాహ ప్రదర్శన కనబరచారు. పోలింగ్ కేంద్రాలకు వచ్చే ఓటర్లకు సహకరించకుండా బెదిరింపులు చర్యలు చేపట్టారు. పోలింగ్ కేంద్రాల వద్దకు విలేకరులు పోలింగ్ సరళి సమాచారం తెలుసుకుందామని వెళితే కేంద్రాల వద్దకు విలేకరులు అసలే రావద్దని బెదిరించి పంపించారు. కొలిమికుంట పోలింగ్ కేంద్రం వద్దకు విలేకరు వెళ్లి ఎన్నికల సరళి ఫోటోలు తీసుకుందామని కేంద్రం ముందుకు వెళ్లగా అక్కడ ఉన్న పోలీస్ సిబ్బంది బెదిరించి వాగ్దానికి దిగారు. విలేకరి తనకున్న ఐడి కార్డు చూపించిన విలేకరులు ఇక్కడికి వచ్చే అవసరం లేదని ఫోటోలు తీయవద్దని బెదిరించారు. అక్కడున్న ఓటర్లు వికలాంగులు పోలింగ్ కేంద్రాల వద్ద తగిన సౌకర్యాలు లేవని సమాచారంతో వెళ్లిన రిపోర్టర్ పై పోలీసులు దౌర్జన్యం చేస్తూ ఫోను లాక్కున్నారు. అక్కడున్న గ్రామస్తులు చెప్పిన వినకుండా ఏమి చేస్తారో చేసుకోండి అని బెదిరించారు. మండల రిపోర్టర్లు అందరు పోలింగ్ కేంద్రం వద్ద కు వెళ్లి స్థానిక ఎస్ఐ నరేష్ రెడ్డి సమాచారం అందించాగ పోలింగ్ కేంద్రకు వచ్చి అక్కడున్న పోలీస్ సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేసి విలేకరి ఫోన్ ఇప్పించారు. పోలింగ్ కేంద్రాల వద్ద పోలీసులు ప్రజలు, ఓటర్లను పోలీసు సిబ్బంది ఇబ్బందులకు గురి చేశారని చర్చించుకుంటున్నారు. విలేఖరి ఫోన్ లాక్కున్న పోలీస్ పై ఉన్నత అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని మండల విలేకరులు డిమాండ్ చేశారు.

# ఎన్నికల విధులలో పాల్గొన్న సిబ్బందికి ఈ నెల 12 మరియు 15 తేదీలలో ఆన్ డ్యూటీ సౌకర్యం కల్పించాలి- టీపీటీఫ్



మహాబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ డిసెంబర్ 11

తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ మహాబూబాబా ద్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో అదనపు కలెక్టర్ రెవిన్యూ పేసి కే అనిల్ కుమార్ గారికి ఎన్నికల విధులలో పాల్గొన్న ఉద్యోగ ఉపాధ్యాయులకు తిరుగు ప్రయాణానికి గాను రవాణా సౌకర్యం కల్పించాలని వివిధ మండలాలలో ఎన్నికల విధులలో పాల్గొన్న రిటర్నింగ్ ఆఫీసర్స్ సహాయ రిటర్నింగ్ ఆఫీసర్స్ -2 ప్రిసైడింగ్ ఆఫీసర్ మరియు పోలింగ్ ఆఫీసర్లకు ఒకే విధమైన రెమ్యూనరేషన్ అందించాలని ఈనెల 11 మరియు 14 తేదీలలో ఎన్నికల ప్రక్రియ పూర్తికావడానికి ఆలస్యం అయ్యే అవకాశం ఉన్నందున ఈ నెల 12 మరియు 15 తేదీలలో ఎన్నికల విధులలో పాల్గొన్న ఉద్యోగ ఉపాధ్యాయులకు ఆన్ డ్యూటీ సౌకర్యం కల్పించాలని టి పి టి ఎఫ్ ద్వారా వినతి పత్రం అందించి సహకరించాలని కోరుచున్నాము. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు బలాష్టి రమేష్ జిల్లా ప్రధాన కార్యదర్శి పులిచింత విష్ణువర్ధన్ రెడ్డి జిల్లా కార్యదర్శి రాచకొండ ఉపేందర్ గార్ల మండల అధ్యక్షులు పపావత్ యాదగిరి మండల ప్రధాన కార్యదర్శి సారెడ్డి లింగారెడ్డి కొరివి మండల బాధ్యులు గోనే కార్తీక్ గంధసిరి మురళి మహబూబాబాద్ మండల నాయకులు రఫీక్ మండల కమిటీ సభ్యులు ప్రవీణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు

# బి ఆర్ఎస్ హయాంలో లో పెట్టిన అక్రమ కేసులు ఎత్తివేయాలి

- బి విజయ సారథి,సాదుల శ్రీనివాస్ మండల వెంకన్న డిమాండ్




మహాబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ డిసెంబర్ 11

మహాబూబాబాద్ పట్టణ పరిధిలో టిఆర్ఎస్ హయాంలో పెట్టిన మూడు అక్రమ కేసులలో నేడు వామపక్ష నేతలు కోర్టుకు హాజరవడం జరిగింది. ఈ సందర్భంగా వామపక్ష పార్టీల నేతలు బి విజయ సారధి సాధుల శ్రీనివాస్ మండల వెంకన్నలు మాట్లాడుతూ నాడు పదేళ్ల కెసిఆర్ పాలనలో అక్రమంగా రాష్ట్రవ్యాప్తంగా వావ్ పక్ష నేతలపై కేసులు పెట్టారన్నారు నియంత పాలనకు ప్రజలు చరమగీతం పాడారన్నారు నల్ల చట్టాలు ఆర్టీసీ మరియు నూతన కలెక్టరేట్ నిర్మాణ తదితర కేసులను వెంటనే ఎత్తివేయాలని డిమాండ్ చేశారు ముఖ్యంగా రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమకారులపై పెట్టిన అక్రమ కేసులను రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చొరవచూపి కేసులు ఎత్తివేయాలని డిమాండ్ చేశారు కేసులు ఎత్తివేయకపోతే మరో ఉద్యమం తప్పదన్నారు కోర్టుకు హాజరైన వారిలో బి అజయ్ సారదిరెడ్డి నల్లు సుధాకర్ రెడ్డి రెడ్డి ఆకుల రాజు గుణగంటి రాజన్న పెరుగు కుమార్ రేషపల్లి నవీన్ చింతకుంట్ల వెంకన్న వరిపల్లి వెంకన్న తండ మాధవి సమ్మెట రాజమౌళి కుంట ఉపేందర్ గుజ్జు దేవేందర్ నాగయ్య రమాదేవి శ్రీలక్ష్మి రాజు హేమానాయక్ గౌని వెంకన్న హాజరైనారు

# వీరనారాయణపూర్‌లో పుల్లూరి శ్రీధర్ రావుకు భారీ విజయం

## ఈ విజయం నాది కాదు మా గ్రామ ప్రజలది పుల్లూరు శ్రీధర్ రావు

ఎల్కతుర్తి డిసెంబర్ 11(జనసముద్రం)



ఎల్కతుర్తి మండలం పరిధిలోని వీరనారాయణపూర్ గ్రామ సర్పంచ్ ఎన్నికల్లో పుల్లూరి శ్రీధర్ రావు ఘన విజయం సాధించారు. గ్రామ ప్రజల విశ్వాసాన్ని సొంతం చేసుకున్న ఆయన మొత్తం 761 ఓట్ల తో ప్రత్యర్థిపై గెలుపొందారు. ఉదయం నుంచే గ్రామంలో ఓటింగ్ శాంతియుతంగా సాగింది. గ్రామ అభివృద్ధి, తాగునీరు, రహదారులు, సామాజిక సంక్షేమానికి శ్రీధర్ రావు రూపొందించిన చర్యలు, ప్రచారంలో ప్రజలకు చేరవేసిన హామీలు ఓటర్లలో మంచి ప్రభావం చూపినట్లు ఎన్నికల విశ్లేషకులు పేర్కొన్నారు. ఓట్ల లెక్కింపు తర్వాత శ్రీధర్ రావు విజయం ఖరారవుతూనే ఆయన అనుచరులు, గ్రామ యువత, మహిళా సంఘాలు భారీగా చేరుకొని పెదవి పైరేణులతో సంబరాలు జరిపారు. విజయోత్సవ ర్యాలీ గ్రామ ప్రధాన వీధుల గుండా సాగింది. విజయానంతరం మాట్లాడిన పుల్లారి శ్రీధర్ రావు ఇలా అన్నారు. ఈ విజయం నాది కాదు%ౌ%మా గ్రామ ప్రజలది. అభివృద్ధి కోసం జనాలు నాపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటాను. ప్రతి ఇంటి అభ్యున్నతే మా లక్ష్యం అని పేర్కొన్నారు. గ్రామ పెద్దలు, యువత నాయకులు, మహిళా సంఘాల ప్రతినిధులు శ్రీధర్ రావుకు అభినందనలు తెలియజేశారు. రాబోయే రోజుల్లో గ్రామ అభివృద్ధి పథకాలను అమలు చేయడంలో వేగం పెంచుతానని ఆయన హామీ ఇచ్చారు.

# ఐ ఎన్ టి యు సి ఫ్రూట్స్ అధ్యక్షుడు మద్దం నాగేందర్ ఆర్థిక సహాయం

జనసముద్రం న్యూస్ డిసెంబర్ 12 సూర్యాపేట జిల్లా హుజూర్నగర్ నియోజకవర్గం రిపోర్టర్ అలవాల రవి




హుజూర్నగర్ కు చెందిన ఐ ఎన్ టి యు సి ఫ్రూట్స్ అసోసియేషన్ సభ్యుడు ఎస్కే అబ్బాస్ ఆకస్మికంగా మృతి చెందారు ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ఫ్రూట్స్ అసోసియేషన్ అధ్యక్షుడు మద్దం నాగేందర్ యూనియన్ సభ్యులు ఐదువేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు ఈ కార్యక్రమంలో కార్యదర్శి బానోత్ వెంకటేశ్వర్లు ఉపాధ్యక్షుడు గౌని లింగరాజు కోశాధికారి ఎస్ కే హాస్మలీ లతీఫ్ శంకర్ నాగమణి మరియు కమిటీ సభ్యులు పాల్గొన్నారు

# ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జనసముద్రం న్యూస్ డిసెంబర్ 11



మహబూబాబాద్ మండల్ పాస్టర్ వెల్ఫేర్ ఫెలోషిప్ నూతన కమిటీ ఆధ్వర్యంలో పట్టణంలోని నంది నగర్ దహించు అగ్ని ప్రార్థన మందిరంలో సెమీ క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథిలుగా ఎండీపీఎఫ్ ఫౌండర్, చైర్మన్ బిషప్ మల్లెపాక తిమోతి ఎండీపీఎఫ్ జిల్లా అధ్యక్షులు బిషప్ పిల్లి కుమారస్వామ రేవరెండ్ ఆర్ సామ్యూల్ పాస్టర్ బోయాజ్ గారాలు పాల్గొన్నారు లోకరక్షకుడైన యేసు సువార్తలను వక్తలు సేవకులకు వివరించారు...

ఈ సందర్భంగా ముఖ్య వక్తలు మాట్లాడుతూ...తోటి వారి పట్ల ప్రేమను పంచడం అనేది క్రీస్తు సమస్త మానవాళికి అందించిన గొప్ప సందేశం అని జీసస్ స్ఫూర్తితో మనమంతా ముందుకు నడుద్దాం అని అన్నారు ప్రజలందరూ యేసు ప్రభువు చెప్పిన మాటలను అనుసరిస్తూ జీవితాన్ని గడపాలని అన్నారు నిన్నువలె నీ పొరుగు వారిని ప్రేమించుమని దేవుడు తెలిపిన వాక్యాలను ప్రజలు పాటించాలన్నారు. ఈ వేడుకలలో సేవకులందిరితో కలిసి పాల్గొన్నందుకు ఎంతో ఆనందంగా ఉందన్నారు...సెమీ క్రిస్మస్ యొక్క మహత్తు, ప్రేమ, సేవ భావాలను ప్రతిబింబించేలా ప్రత్యేకంగా వాక్యబోధ చేశారు. అనంతరం అందరూ కలిసి కేక్ కట్ చేసి, కార్యక్రమానికి హాజరైన సేవకులకు సెమీ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలుపుతూ బహుమతులను ప్రదానం చేసి ఆనందాన్ని పంచుకున్నారు

ఇంకా ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు స్థానిక పాస్టర్ రమేష్ బాబు ప్రెసిడెంట్ పాస్టర్ మోతిలాల్ వైస్ ప్రెసిడెంట్ పాస్టర్ దేవేందర్ సెక్రటరీ పాస్టర్ పవన్ జాయింట్ సెక్రెటరీ అనుదీప్ , ట్రెజరర్ పాస్టర్ రత్న రాజు ,ఈసీ మెంబర్ పాస్టర్ ఫిలిప్ ,పాస్టర్ మోషే ,
పాస్టర్ మంగిలాల్ పాస్టర్ వినోద్ ,పాస్టర్ రామారావు పాస్టర్ అశోక్ పాస్టర్ హత్తి రామ్ పాస్టర్ జాన్ నాయక్ పాస్టర్ బుచ్చన్న ,పాస్టర్ చంటి ,పాస్టర్ రాజు తదితరులు పాల్గొన్నారు...

# మంత్రి కందుల దుర్గేష్ ని మర్యాదపూర్వకంగా కలిసిన నిమ్మనపల్లి పవన్ కుమార్

లక్కిరెడ్డిపల్లి జనసముద్రం న్యూస్ డిసెంబర్ 11



అన్నమయ్య జిల్లా లక్కిరెడ్డిపల్లి మండలం జనసేన ఇన్చార్జ్ నిమ్మలపల్లి పవన్ కుమార్ విజయవాడలోని క్యాంపు కార్యాలయంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్ ని మర్యాదపూర్వకంగా కలిసి దృశ్యాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో గుర్రంకొండ జనసేన నాయకులు నక్క గోపికృష్ణ మరియు మదనపల్లి జనసేన నాయకురాలు జయభవ్య పాల్గొన్నారు.

# జిల్లాలో రబీ సీజను కు సరిపడా యూరియా నిల్వలు...

- కృత్రిమంగా యూరియా కొరతను సృష్టిస్తే చట్ట ప్రకారం కఠిన చర్యలు.....
- జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్

రాయచోటి, జనసముద్రం న్యూస్ డిసెంబర్ 11:



అన్నమయ్య జిల్లాలో రబి సీజన్ కు సరిపడా యూరియా నిల్వలు ఉన్నాయని, కృత్రిమంగా యూరియా కొరతను సృష్టిస్తే చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... రబీ 2025-26 కు గాను, అన్ని పంటలకు అవసరమైన 18071 మెట్రిక్ టన్నుల యూరియా ఎరువు పంపిణీకి ప్రణాళిక సిద్ధం చేశామన్నారు. 01.10.2025 నాటికి 4119 మెట్రిక్ టన్నుల యూరియా ప్రారంభనిల్వలు అందుబాటులో ఉన్నాయని, 01.10.2025 నుండి 31.12.2025 వరకు అన్నమయ్య జిల్లా కి మొత్తం 6124 మెట్రిక్ టన్నుల అవసరం కాగా, ఇప్పటికే 6250 మెట్రిక్ టన్నుల యూరియా ను రైతులకు అందుబాటులో ఉంచడం జరిగిందన్నారు. ఈ డిసెంబర్ ఆఖరికి ఇంకనూ 1546 మెట్రిక్ టన్నుల యూరియా జిల్లాకు రానుందన్నారు. 01.10.2025 నుండి 10.12.2025 వరకు రాష్ట్రం లో మొత్తం 4949 మెట్రిక్ టన్నుల యూరియా విక్రయాలు జరిగాయని, 11.12.2025 నాటి నుండి రాబోయే 21 రోజులకు గాను 1546 మెట్రిక్ టన్నుల యూరియా అవసరం కాగా , ప్రస్తుతం 4163 మెట్రిక్ టన్నుల యూరియా ను కో ఆపరేటివ్ సొసైటీలలో, ఆర్.ఎస్.కె లలో, మార్క్ ఫెడ్ గోదాములలో, రిటైల్/హోల్ సేల్, మరియు కంపెనీ గోదాములలో ఎరువును రైతాంగానికి అందుబాటులో ఉందన్నారు. జిల్లా లో ఇప్పటివరకు ఎటువంటి ఎరువుల కొరత లేదని, దేశీయంగా ఉన్న అన్ని ఎరువుల కర్మాగారాలు ఉత్పత్తి చేస్తున్నా అన్నారు. అవసరమైతే రాష్ట్ర ప్రభుత్వం విదేశాలనుండి కూడా యూరియా దిగుమతులు చేపడుతుందన్నారు. అందువల్ల రాబోయే పంట కాలం లో యూరియా కు ఎటువంటి కొరత రాదని రైతులకు సూచించారు.నూతనంగా సాంకేతికంగా అభివృద్ధి పరచిన నానో యూరియా , నానో డి.ఎ.పి ఎరువులను అందుబాటులోకి తీసుకురావడం జరిగిందని ఇవి సాంప్రదాయ ఎరువులకు నూరు శాతం ప్రత్యామ్నాయంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వీటిని ప్రోత్సహిస్తున్నాయన్నారు. ఎరువులను కొనుగోలు చేయునప్పుడు బస్తా పై ముద్రించిన ఎం. ఆర్. పి ధరలను చూసుకుని, దాని ప్రకారము పైకము చెల్లించి, తప్పని సరిగా డీలరు నుండి రసీదు ఉండాలని రైతులకు సూచించారు.

ఎవరైనా డీలర్లు నిబంధనలు ఉల్లంఘించి, ఎరువుల కృత్రిమ కొరత సృష్టించినా , ఎరువులను మళ్లింపు చేసిన, ఎం ఆర్ పి ధరల కంటే ఎరువులను అధిక ధరలకు విక్రయించిన ఎడల, వారి యొక్క లైసెన్స్ లు రద్దు చేసి, ఎరువుల నియంత్రణ చట్టం 1985, ప్రకారం వారిపై కఠిన చర్యలు తీసుకోబడతాయని జిల్లా కలెక్టర్ తెలిపారు.

# బాక్సైట్ ని ప్రారంభిస్తే మనం స్వాగతిద్దామా?: భారత్ ఆదివాసీపార్టీ

జన సముద్రం న్యూస్
డిసెంబర్, తేది 11

బాక్సైట్ తవ్వకాలు ప్రారంభిస్తే ఆదివాసీలుగా మనం స్వాగతిద్దామా అని ఆదివాసీలను భారత్ ఆదివాసీపార్టీ రాష్ట్ర అధ్యక్షుడు మొట్టడం రాజబాబు ప్రశ్నించారు.బాక్సైట్ తవ్వకాలు 2026లో ప్రారంభిస్తామని నేషనల్ అల్యూమినియం కంపెనీ(నాల్కో) సీఎండీ బ్రిజేంద్ర ప్రతాప్ సింగ్ ప్రకటన చేయడంతో ఆదివాసీ నెట్ జన్స్ 2026 నుండీ బాక్సైట్ అన్ని ఏజెన్సీ ప్రాంతాలలో మొదలు పెట్టే అవకాశాలు ఉన్నాయని మెసేజ్ ని ఫార్వార్డ్ చేస్తున్నారు.నాల్కో లేదా ఆన్ రాక్ లేదా జిందాల్ లేదా ఇంకొకడు ఎవరైనా బాక్సైట్ లేదా మైనింగ్ తవ్వడమే వాళ్ళ పని,వాళ్ళ పని వారు చేస్తూంటారు,అడ్డుకోవడం ఆదివాసీలుగా మన పని కదా,కానీ మనం భయపడి తిరగబడకపోతే వాడే కాదు,వాడి కుక్క కూడా మనల్ని భయపెడతాది.ఈ ప్రపంచానికి పోరాటం నేర్పింది మనం,ఈ దేశానికి మూలవాసులం మనం.ఈ దేశం మనది,ఈ దేశాన్ని నడిపించే రాజ్యాంగంలో 5వ,6వ షెడ్యూల్స్ మనవి,మన కోసం భూబదాలయింపు



నిషేద చట్టాలు1917,1/59,1/70 ఉన్నాయి.పార్లమెంట్ తో సమానమైన పీసా చట్టం మనది,అసెంబ్లీతో సమానమైన మిని అసెంబ్లీ అయినా గిరిజన సలహా మండలి మనది ఇన్ని చట్టాలు,హక్కులు ఉండగా వాటిని ఉపయోగించుకోవడంలో మనం విఫలమౌతున్నాం, బాక్సైట్ లేదా ఇతర ఖనిజ సంపద దోచుకొని పోవడానికి ఇలాంటి వాళ్ళు వస్తుంటారు.ఆదివాసీలను నిర్వాశితులను చేస్తుంటారు.ఇలాంటి కార్పరేట్లకు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల సహాకారం షరా మాములే.ఆదిమానవుడి వారసులైనా ఆదివాసీలు అడవిలో జీవించడానికి ప్రారంభించన పోరాటం నేటి వరకు కొనసాగుతుంది.ప్రస్తుతం చత్తీష్ ఘడ్ రాష్ట్రంలోని అంబికాపూర్ లో బొగ్గు గనుల విస్తరణకు వ్యతిరేఖంగా అక్కడి ఆదిలాసీలు పోరాడుతున్నారు.ఈ దేశ స్వాతంత్ర్యం కోసం మొట్టమొదట ప్రాణత్యాగం చేసిన బాబా తిల్కామాంఝీ,బిర్సాముండా,కొమరంభీం,గాం గంటందొర,గాం మల్లుదొర,మొట్టడం వీరయ్యదొర,తగ్గి వీరయ్యదొర,బోనంగిపడాల్,కారం తమ్మన్న దొర,సుబ్బారెడ్డి,రాంజీగోండ్ ఇలా ఎంతోమంది వీరుల రక్తానికి పుట్టిన మనం,మన స్వార్థం కోసమో,భయపడో పోరాడకపోతే భవిషత్తు తరాల పరిస్థితి ఏంటని,రాజ్యాంగ పరంగా,చట్ట పరంగా,ప్రజాస్వామ్య పద్దతిలో పోరాడడానికి ముందుంటానని ప్రతి ఒక్కరూ సిద్ధం కావాలని పిలుపునిచ్చారు.

# పందలపాకలో భారతీయ భాషోత్సవం 2025 వేడుక

- "భాషలు వేర్వేరు భావం ఒక్కటే" అన్న సందేశంతో విద్యార్థుల్లో ఔన్నత్యపు అవగాహన

జనసముద్రంన్యూస్:బిక్కవోలు,
కర్రిదుర్గారెడ్డి,డిసెంబర్:11



తూర్పుగోదావరి జిల్లా అనపర్తి నియోజికవర్గం బిక్కవోలు మండలం పందలపాకలోని శ్రీ పడాల పెద్ద పుల్లారెడ్డి జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రాంగణంలో భారతీయ భాషా ఉత్సవం 2025 ను విద్యాశాఖ మార్గదర్శకాల ప్రకారం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించారు.మహాకవి భారతి గా గుర్తింపు పొందిన సుబ్రమణ్యం భారతి జయంతి పురస్కరించుకొని భాషలు అనేకం%-%భావం ఒక్కటే అనే విషయంపై పాఠశాల భాష ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో విద్యార్థులతో పలు సృజనాత్మక కార్యక్రమాలు నిర్వహించారు.భారతి జీవిత గాథ, ఆయన కవిత్వం,స్వాతంత్ర్య సమరంలో చేసిన సేవలపై ఉపాధ్యాయులు విద్యార్థులకు వివరించారు. తమిళనాడుకు చెందిన ఈ మహాకవి భారతీయ జాతీయోద్యమంలో అజరామరమైన కీర్తి పొందిన కవి,రచయిత, పత్రికా సంపాదకుడు అని వారికి తెలియజేశారు.అదేవిధంగా,భారత రాజ్యాంగం స్వీకరించిన 22 భారతీయ భాషల విశిష్టత,అవి మాట్లాడే ప్రాంతాలు, వాటి సాంస్కృతిక ప్రాధాన్యతను విద్యార్థులకు వివరించి విద్యాభిలాషను పెంపొందించారు.వారం రోజుల పాటు జరిగిన ఈ భాషోత్సవ కార్యక్రమాలు విద్యార్థుల్లో భాషల పట్ల ప్రేమ,
భారతీయ సంస్కృతిపై గర్వభావం నింపాయని ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు వీరభద్రరావు తెలిపారు.కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం, విద్యార్థినీ విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

# మండాది లో జరిగిన కార్డ్స్ సంస్థ డైరెక్టర్ ఫ్రాన్స్ విశ్వనాథ్ జన్మదిన వేడుకలు

జనసముద్రంన్యూస్, వెల్దుర్తి మండలం, డిసెంబర్ 11



పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గం వెల్దుర్తి మండలంలోని మండాది గ్రామం లో ఆర్ సి ఓ పి.ప్రసాద్ ఆధ్వర్యంలో కార్డ్స్ సంస్థ డైరెక్టర్ ఫ్రాన్స్ విశ్వనాథ్ జన్మదిన వేడుకలు గురువారం జరిగాయి. సంఘ పెద్దలు, స్త్రీలు, విద్యార్థులు జన్మదిన వేడుకల్లో పాల్గొన్నారు. క్రైస్తవ దళిత యువత మధ్య ఐక్యమత్యం పెంపొందించి వారి శక్తి యుక్తులు దళిత జాతి అభివృద్ధికి వినియోగించేలా చేయుటలో డాక్టర్ రంజాన్ బాబు కుమారుడు అయిన ఫ్రాన్స్ విశ్వనాథ్ ఎంతో కృషి చేశారు. ఆయన పుట్టినరోజు వేడుకలు జరుపుకోవటం మాకు చాలా ఆనందంగా ఉందని, మండాది గ్రామంలో జరిపించడమంటే మాకు ఎంతో సంతోషకరంగా ఉంది. దళితులమైన మాలో ఎంత మంది కేంద్ర విద్యార్థులకు ఆయన చేసిన సహాయ సహకారాలు మరిచిపోలేమని, పల్లెల్లో జరిగే అభివృద్ధి కార్యక్రమాలలో ఆయన మాకు అండగా ఉండి కొన్ని బట్టలు ఇచ్చేలా ఆయన మాకు సహాయం చేసినందుకు ధన్యవాదాలు తెలియజేస్తున్నామన్నారు. ఈ సందర్భంగా పిల్లలకు పెన్నులు పంపిణీ చేయండి జరిగింది.

# పాత బాలరంలో అగ్నికి ఇళ్లు దగ్ధం

## మొత్తం సామాన్లు కాళీ బూడిదైనా పరిస్థితి బాధితులు దిక్కు తోచని స్థితి

జనసముద్రంన్యూస్ డిసెంబర్,తేది 11



అల్లూరి జిల్లా కొయ్యురు మండలం పాత బాలారం గ్రామంలో విజ్జపు కొండ బాబు ఇల్లు అగ్నికి కాళీ సామాన్లు మసి అయినా పరిస్థితి కుటుంబం దిక్కు తోషని స్థితి
దేహము లో ఉన్న బట్టలు తప్ప మిగినది ఏమి లేనిలేదు
ఆధారం లేదు ప్రభుత్వం ఈ విషయంలో పట్టించు కొని
సహాయ
సహకారాలుత్వరగా
అందించ వలిసినదిరెవిన్యూ సిబ్బందినీ, మండలఅధికారులకూ బాధితులుఅయినా కుటుంబం విన్నపం తెలియ జేస్తున్నారు అంద వలిసిన సహాయం అందించాలని పత్రికా మూలముగా, ప్రభుత్వము ను సంబందించిన అధికారులను కోరుతున్నా. బాధితులు.

# సుప్రీంకోర్టు సూచన మేరకు మాచర్ల కోర్టు లో లొంగిపోయిన పిన్నెల్లి బ్రదర్స్

## డిసెంబర్ 24వ తేదీ వరకు రిమాండ్
## వైద్య పరీక్షలు నిర్వహించి అనంతరం నెల్లూరు సబ్ జైలుకు తరలింపు

జనసముద్రంన్యూస్, మాచర్ల, డిసెంబర్ 11



పల్నాడు జిల్లా మాచర్ల పట్టణంలో పిన్నెల్లి రామకృష్ణారెడ్డి ఆయన సోదరుడు వెంకటరామిరెడ్డి గురువారం రోజు మాచర్ల కోర్టులో లొంగిపోయారు. 24.5.2025న పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గం వెల్దుర్తి మండలంలోని గుండ్లపాడు గ్రామానికి చెందిన అన్నదమ్ములు జవిశెట్టి వెంకటేశ్వర్లు, కోటేశ్వరరావు లు హత్యకు గురయ్యారు. ఈ నేపథ్యంలో గ్రామంలో ఆధిపత్యపోరును అనుకూలంగా మలుచుకొని, హత్యలకు పరోక్షంగా సహకరించారని పోలీసులు పిన్నెల్లి సోదరులైన పిన్నెల్లి రామకృష్ణారెడ్డి ని ఏ6 గా, పిన్నెల్లి వెంకట్రామిరెడ్డి ని ఏ7 గా చేర్చి కేసు నమోదు చేశారు. ఈ కేసులో ముందస్తు బెయిల్ పిటిషన్ను క్రింది కోర్టు, హైకోర్టు రద్దు చేయగా, సుప్రీంకోర్టులో సవాల్ చేశారు. అక్కడ కూడా బెయిల్ పిటీషన్ రద్దవడంతో ఇద్దరు గురువారం మాచర్ల కోర్టులో లొంగిపోయారు. మాచర్ల కోర్టు వీరికి వైద్య పరీక్షలు నిర్వహించి 14 రోజుల పాటు రిమాండ్ విధించి నెల్లూరు జైలుకు తరలించడం జరిగింది.

# సిఐటియు 18వ ఆల్ ఇండియా మహాసభలను జయప్రదం చేయాలి

జనసముద్రం న్యూస్ పోలవరం ప్రతినిధి
జీలుగుమిల్లి డిసెంబర్ 11



సి ఐ టీ యు 18 వ ఆల్ ఇండియా జయప్రదం చేయాలని అలాగే రేపు కలెక్టరేట్ దగ్గర జరిగే ధర్నాను మండలంలోని అంగన్వాడీలందరూ తరలి వెళ్లాలని సిఐటియు మండల కన్వీనర్ చిట్టి బొమ్మ కొండలరావు కోరారు ఈ సమావేశంలో సిఐటి అధ్యక్షురాలు గొర్ల నాగమణి మాట్లాడుతూ 18 10 మినీ వర్కర్స్ క్వాలిఫికేషన్ రిలాక్స్ ఇచ్చి ఫ్రీ స్కూల్ మెయిన్ వర్కర్ గా మార్చాలని హెల్పర్లకు ప్రమోషన్ గైడ్లైన్స్ రూపొందించాలని వేతనంతో కూడిన మెడికల్ లీవ్ ఇవ్వాలని ఫ్రీ స్కూల్ పిల్లల తల్లికి వందనం అమలు చేయాలని విశాఖపట్నం లో జరిగే ఆలిండియా మహాసభలకు మండలములోని అంగన్వాడీలు ఆశా వర్కర్లు భవన నిర్మాణ కార్మికులు అందరూ తరలి వెళ్లాలని ఆమె కోరారు

# పంచాయతీరాజ్ గ్రామీణ రహదారులకు మహర్దశ

- డిప్యూటీ సీఎం కి, మంత్రి కి ధన్యవాదాలు తెలియజేసిన యనమల మదన్

లక్కిరెడ్డిపల్లి జనసముద్రం న్యూస్ డిసెంబర్ 11




అన్నమయ్య జిల్లా, రాయచోటి నియోజకవర్గం, లక్కిరెడ్డిపల్లి మండలం నకు పంచాయతీరాజ్ మంత్రిత్వ శాఖ నుంచి 6.56 కోట్ల వ్యయంతో రోడ్లను మంజూరు చేసిన డిప్యూటీ సీఎం పంచాయతీ రాజ్ శాఖ మంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ కి, నియోజకవర్గం అభివృద్ధి కోసం అహర్నిశలు కష్టపడుతూ లక్కిరెడ్డిపల్లి మండలం గ్రామీణ ప్రాంతాలు అభివృద్ధి చెందడం కోసం 6.56 కోట్ల వ్యయంతో రోడ్లు మంజూరు చేయించిన మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి కి లక్కిరెడ్డిపల్లె మండల ప్రజల తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేసిన యనమల మదన్మోహన్
ఆయన మాట్లాడుతూ.. మన లక్కిరెడ్డిపల్లి మండలం గ్రామీణ ప్రాంతాలు అభివృద్ధి చెందడానికి 6.56 కోట్ల రూపాయలు మంజూరు చేయించిన ఘనత మంత్రి మండిపల్లి రాంప్రసాద్ కి దక్కుతుందని పేర్కొన్నారు.



లక్కిరెడ్డిపల్లి మండలం అభివృద్ధి చెందడానికి ఎంతో సహకరిస్తున్న మన మంత్రి మండిపల్లి రాంప్రసాద్ కి,డాక్టర్ మండిపల్లె లక్ష్మీ ప్రసాద్ రెడ్డి కి మరొకసారి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తూ... మండల ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారని తెలిపాడు
లక్కిరెడ్డిపల్లి మండలానికి సంబంధించి రోడ్ల పనుల వివరాలు:
1) కోనంపేట నుండి కాలాడివాండ్ల పల్లె వరకు పొడవు 3.74 km
అంచనా వ్యయం:2.08 కోట్లు
2) ఆర్ వి రోడ్డు 13/8 నుండి యనమల వాండ్లపల్లి వరకు
పొడవు: 3.26 km
అంచనా వ్యయం:2.80 కోట్లు
3) అప్ప కొండయ్య గారి పల్లె నుండి కాలాడివాండ్లపల్లి వరకు
పొడవు: 3.05 km
అంచనా వ్యయం: 1.68 కోట్లు.

# డప్పు, తీన్మార్, కళాకారుల శిక్షణ కార్యక్రమం

**జనసముద్రం న్యూస్,విశాఖపట్నం,డిసెంబర్12,**


. జివిఎంసి కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో జరిగింది. అధ్యక్షులు, కార్యదర్శిలు, టి. నూక రాజు, ఉరుకూటి రాజు, పి. వెంకట రెడ్డి పాల్గొని మాట్లాడుతూ, 2025 డిసెంబర్ 31 నుండి 2026 జనవరి 4 వరకు జరుగు అఖిల భారత మహాసభల ముగింపు సభలో ర్యాలీ ప్రదర్శనలో భాగంగా ఈ కళాకారులబృందంప్రత్యేక ఆకర్షణీయంగా కనిపిస్తోందని ఈ నైపుణ్య ఉన్న కార్మికులకు ప్రోత్సహించడం సిఐటియు పోరాటాలకు కార్మిక చైతన్యముకు ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. ఆట,పాటతో ఉద్యమాలు మరింత ఉత్సాహముకు బలం చేకూర్తు, తోడ్పడుతుందన్నారు. కళాకారుల శిక్షణ గురువు బాలు,



నూతన కళాకారులను ప్రోత్సహించారు.

గొలగాని అప్పారావు, నక్క నాగరాజు, చిన్నారావు, గణేష్, రాజు, సూరిబాబు, హేమలత, రత్నం, శ్రావణ్ కుమార్, నాని, తదితరులు పాల్గొన్నారు.

# ఫలించిన తల్లెం భరత్ కృషి
# రెవిన్యూ అధికారులకు కృతజ్ఞతలు



**అన్నమయ్య జిల్లా ఇన్చార్జి న్యూస్ డిసెంబర్ 11 జనసముద్రం న్యూస్**

అన్నమయ్య జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గం లో ఓబులవారిపల్లి మండలం మంగంపేట గ్రామ పంచాయతీలోనీ కాపు పల్లి,అగ్రహారం, హరిజనవాడ, అరుంధతివాడ ల నందు రేషన్ బియ్యం కోసం ప్రతి నెల మూడు కిలోమీటర్లు వెళ్లాల్సి వస్తోంది. సమస్యను పరిష్కరించాలని డిఆర్ సి సి సభ్యులు, రాయలసీమ బూత్ అధ్యక్షులు తల్లెం భరత్ కుమార్ రెడ్డి గారి పలుమార్లు సబ్ కలెక్టర్ , తాసిల్దార్ గార్ల దృష్టికి తీసుకెళ్లగా తిరిగి రేషన్ సరఫరా పంపిణీ చేయాలని ఆదేశాలు జారీ చేశారు. మొక్కవోని ప్రయత్నంతో ప్రత్యేక శ్రద్ధతో తమ గ్రామాల్లో తిరిగి రేషన్ సరఫరా ఈరోజు నుండి జరుగుతున్నందున కాపుపల్లి, అగ్రహారం, అరుంధతి వాడ,హరిజనవాడ గ్రామస్తులు డిఆర్సిసి సభ్యులు , రాయలసీమ బూత్ కమిటీ అధ్యక్షులు తల్లెం భరత్ కుమార్ రెడ్డి గారికి, సబ్ కలెక్టర్ భావన గారికి, తాసిల్దార్ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపి తమ హర్షం వ్యక్తం చేశారు.

# గుడ్ టచ్ బ్యాడ్ టచ్ అవగాహన నిర్వహించిన గుడ్లవల్లేరు ఎస్సై

**జనసముద్రం న్యూస్ గుడివాడ ప్రతినిధి. డిసెంబర్.11.**



డోకిపర్రు గ్రామం ఎస్ వి వి ఆర్ గవర్నమెంట్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అవగహన సదస్సు నిర్వహించి గుడ్ టచ్, బ్యాడ్ టచ్, బాలలపై జరిగే నేరాలు, మాదక ద్రవ్యాల వినియోగం వల్ల జరిగే నష్టాలు &సైబర్ మోసాలపై, బాల్య వివాహాలు, డిజిటల్ అరెస్ట్, డైల్ 112, 1930 అవగాహన కార్యక్రమంను నిర్వహించిడం జరిగింది

జిల్లా ఎస్పీ శ్రీ విద్యాసాగర్ నాయుడు ఐపీఎస్ ఆదేశాల మేరకు, గుడివాడ ఎస్ డి పి ఓ

శ్రీ ధీరజ్ వినీల్ ఉత్తర్వులు మేరకు, గుడివాడ రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎస్ ఎల్ ఆర్. సోమేశ్వరావు ఉతర్వులు తో ఈ రోజు గుడ్లవల్లేరు పోలీస్ స్టేషన్ పరిధిలోని డోకిపర్రు జడ్పీహ్ స్కూల్ విద్యార్థులకు బాలలపై జరిగే నేరాలు, రహదారి భద్రతా పై,మాదక ద్రవ్యాల వినియోగం వల్ల జరిగే నష్టాలు & సైబర్ మోసాలపై అవగాహన కల్పించారు. సుమారు 150 మంది విద్యార్థులు ఈ కార్యక్రమానికి హాజరై, వారి భద్రత, నేరాలపై అవగాహన పొందారు.

ఈ కార్యక్రమంలో ముఖ్యంగా బాలికలకు ఏవైనా బ్యాడ్ టచ్ సంఘటనలు ఎదురైనపుడు ఎలా స్పందించాలి, సైబర్ మోసాలకు బలికాకుండా ఎలా జాగ్రత్తలు తీసుకోవాలి, మాదక ద్రవ్యాల వినియోగం వల్ల కలిగే దుష్ఫలితాలు మరియు వాటి వల్ల వ్యక్తిగత మరియు సామాజిక జీవితంపై కలిగే ప్రభావాలను గురించి విద్యార్థులకు వివరించారు. ఈ అవగాహన కార్యక్రమం ద్వారా విద్యార్థుల్లో భద్రతపై అవగాహన పెంపొందించి, ఏవైనా అనుమానాస్పద ఘటనలు ఎదురైతే ఏ విధంగా పోలీసుకు సమాచారం ఇవ్వాలి అని, 112 , కాల్ 1930, శక్తి యాప్ ద్వారా ఎలా సమాచారం అందించాలి మరియు సహాయం పొందాలి అని, విపులంగా వివరించడం జరిగింది

# ఒంటిమిట్ట కోసం ఆరవ రోజు కొనసాగిన రిలే నిరాహార దీక్షలు







**ఒంటిమిట్ట, జనసముద్రం న్యూస్, డిసెంబర్ 11:**

ఒంటిమిట్ట సిద్ధపటం మండలాలను కడప జిల్లాలోని కొనసాగించాలని జేఏసీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రిలే నిరాహార దీక్షలు గురువారానికి ఆరవ రోజుకు చేరుకున్నాయి ఈ దీక్షలో పాటూరు గంగిరెడ్డి, గురూజీ వర్మ, అరవ సుబ్బారెడ్డి, టక్కోలు వెంకట సుబ్బారెడ్డి, వెంకటసుబ్బయ్య, మురళీమోహన్, మల్లేశ్వర్ రెడ్డి ఉన్నారు. ఈ దీక్షలకు ఒంటిమిట్ట మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు నరసింహారెడ్డి బొబ్బిలి రాయుడు లాయర్ రామదాసు కట్టా యానాదయ్య బాలరాజు శివరాజు పాల్గొని సంఘీభావం తెలిపారు.

ఈ సందర్భంగా ఒంటిమిట్ట సిద్ధవటం మండలాలను కడప జిల్లాలో కొనసాగించా పని డిమాండ్ చేశారు లేనిపక్షంలో రాజంపేట జిల్లాగా ప్రకటించాలని ప్రభుత్వాన్ని కోరారు.

# మాజీ జడ్పిటిసి లక్ష్మీరమణి దంపతులకు ఘన సత్కారం.

**జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా డిసెంబర్ 11 ద్వారకాతిరుమల.**

ద్వారకా తిరుమల నుంచి సింహాచలం పాదయాత్రను పూర్తి చేసుకున్నందుకు ద్వారకాతిరుమల మాజీ జడ్పిటిసి సభ్యురాలు మొగతడకల లక్ష్మీ రమణి, శ్రీనివాసరావు దంపతులను గురువారం గ్రామస్తులు ఘనంగా సత్కరించారు. చంద్రబాబు ముఖ్యమంత్రి అయినందుకు నవంబర్ 25 న సుమారు 350 కిలోమీటర్లు ద్వారకాతిరుమల నుంచి పాదయాత్ర ప్రారంభించి డిసెంబర్ 9 న కాలినడకన సింహాచలం చేరుకుని శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారిని దర్శించుకున్నారు. ఆమె పాదయాత్ర నుంచి తిరిగి వచ్చిన సందర్భంగా గ్రామస్తులు ఘన స్వాగతం పలికి లక్ష్మీ రమణి దంపతులను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మొగతడకల ఓం ప్రకాష్ చౌదరి, పాకనాటి శేషుబాబు, మొయ్య శివకుమార్, బొండాడ సత్తిబాబు, రాజు మరియు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



# అన్నమయ్య జిల్లాను యధాతధంగా కొనసాగించాలిం

**- జిల్లా ఏర్పడిన మూడేళ్ళ లోనే విభజించి.. రాష్టం లోనే అతి చిన్న జిల్లాగా అన్నమయ్యను చేయడం అన్యాయం..**
**- కలెక్టర్ నిశాంత్ కుమార్‌కు లేఖ ప్రతిని అందజేసిన శ్రీకాంత్ రెడ్డి ...**

**రాయచోటి జనసముద్రం న్యూస్ డిసెంబర్ 11**

అన్నమయ్య జిల్లా విభజనపై పునరాలోచించి యథాతథంగా కొనసాగించా లని వైఎస్ఆర్ సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడికోట శ్రీకాంత్ రెడ్డి డిమాండ్ చేశారు. జిల్లాను యథాతథంగా కొనసాగించాలని కోరుతూ ఆయన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు లేఖ రాశారు.ఆ లేఖ ప్రతిని ఆయన రాయచోటిలోని జిల్లా కలెక్టరేట్ లో కలెక్టర్ నిశాంత్ కుమార్ ను కలిసి అందచేశారు. అనంతరం మీడియా సమావేశంలో శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ వైఎస్ఆర్ సీపీ ఎన్నికల హామీ మేరకు ఒక పార్లమెంట్ నియోజక వర్గాన్ని ఒక జిల్లాగా చేయడం జరిగిందన్నారు.

అన్నమయ్య జిల్లా 2022 ఏప్రిల్ 4న అధికారికంగా ఏర్పడిందన్నారు. అప్పటి రాష్ట్ర ప్రభుత్వము జిల్లాల పునర్వ్యవస్థీకరణలో భాగంగా, పాత చిత్తూరు మరియు వైఎస్ఆర్ జిల్లాల నుండి ఈ కొత్త జిల్లాను ప్రకటించిందన్నారు.జిల్లాలనుపునర్వ్యవస్థీకరించడానికి ఆ ప్రభుత్వం ఒక కమిటీని నియమించిందని, అప్పటి ముఖ్య కార్యదర్శి నీలం సాహ్ని, అప్పటి డీజీపీగౌతమ్ సవాంగ్, కృష్ణబాబు, విజయ్‌కుమార్ తదితరులు కమిటీలకు అధ్యక్షత వహించి, అన్ని అంశాలను సమగ్రంగా పరిశీలించి, ఎక్కడైతే 13 కొత్తజిల్లాలను ఏర్పాటు చేయడానికి అవసరమైనటు వంటి పరిశీలన చర్యలు చేపట్టి ఏ ప్రాంతంలో మహనీయుల వ్యక్తులను గుర్తించి శ్రీ సత్యసాయి, అన్నమయ్య,బాలాజీ,అంబేద్కర్,అల్లూరిసీతారామ రాజు ,ఎన్ టి ఆర్ వంటి మహానుభావుల పేర్లతో జిల్లాలను ఏర్పాటు చేశారన్నారు.

ఇందులో భాగంగానే కమిటీ సిపారసు మేరకు అన్ని రంగాలలో వెనుకబడి ఉండి, అన్ని ప్రాంతాలకు మధ్యలో ఉండి, అభివృద్ధి చెందవలసిన ప్రాంతమైన రాయచోటిని అన్నమయ్య జిల్లా కేంద్రంగా చేయడం ఎంతో సంతోషాన్ని, మనో ధైర్యాన్ని ఇచ్చిందన్నారు. జిల్లా అభివృద్ధిపై తాము ఏదైతే తాము కలలు కన్నామో ఆదిలోనే ఆటంకం కలగడం చాలా బాధగా ఉందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రెండు కొత్త జిల్లాల ఏర్పాటుకు గెజిట్ ఇచ్చారన్నారు. ఇందులో 60 శాతం భూభాగాన్ని ఇంకో జిల్లాకు ఇచ్చి కేవలం 40 శాతం భూభాగం ఉండేలా చేసి, రాష్ట్రంలోనే అతి చిన్న జిల్లాగా చేసి, జిల్లా కేంద్రాన్ని ఒక కార్నర్ గా చేశారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ రాయచోటి మరియు లక్కిరెడ్డిపల్లె ప్రాంతాలు దశాబ్దాలుగా తీవ్రమైన కరువుతో బాధపడుతున్న ప్రాంతాలని, రాయచోటి జిల్లా కేంద్రంగా ప్రకటించబడిన తరువాత కొంత అభివృద్ధి జరుగు తోందన్నారు. ప్రజల్లో కూడా భవిష్యత్తులో అభివృద్ధి జరుగుతుందనే ఆశ ఏర్పడిందన్నారు.

**విభజన ప్రతిపాదన రాయచోటి ప్రజలకు పెద్దదెబ్బ...**

ఇలాంటి సమయంలో జిల్లాను విభజించే ప్రతిపాదన రావడం రాయచోటి ప్రాంత ప్రజలకు భారీ షాక్‌లాంటిదన్నారు. రాయచోటి ప్రాంత ప్రజలు ఆర్ డి ఓ కార్యాలయానికి వెళ్లాలంటే కడప కు వెళ్లాలి..డి ఎస్ పి కార్యాలయానికి వెళ్లాలంటే పులివెందుల కు వెళ్లాల్సిన పరిస్థితులు ఉండేవని, వాటితో పాటు ఇక్కడ జిల్లా కేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.

**కరవు నిర్మూలన నిధులు కోల్పోయే ప్రమాదం..**

జిల్లా విభజనకు సంబంధించిన ప్రస్తుత ప్రతిపాదనల నేపథ్యంలో, అన్నమయ్య జిల్లా భవిష్యత్తు, ప్రాంతీయ అభివృద్ధి మరియు కరువు నిర్మూలనకు సంబంధించిన ముఖ్య అంశాలను ఆయన వివరించారు.

అన్నమయ్యజిల్లాలో మొత్తం ఆరు అసెంబ్లీ నియోజక వర్గాలు కోడూరు, రాజంపేట, రాయచోటీ, మదనపల్లె, పీలేరు, తంబళ్లపల్లి లు ఉన్నాయని, వీటిలో రాయచోటీ, మదనపల్లె, పీలేరు, తంబళ్లపల్లి ఈ నాలుగు నియోజకవర్గాలు దశాబ్దాలుగా తీవ్రమైన కరువు ప్రభావిత ప్రాంతాలని తెలిపారు. అనంతపురం, సత్యసాయి జిల్లాల మాదిరిగానే ఇవి కేంద్రం నుండి కరువు నిర్మూలన నిధులు పొందే అర్హత కలిగిన ప్రాంతాలన్నారు.అన్నమయ్య జిల్లాను



ఏర్పాటు చేసిన సమయంలో ఈ మొత్తం ప్రాంతం కరువు ప్రభావిత జిల్లాగా గుర్తింపు పొందే అవకాశం ఉందనే నమ్మకంతో ప్రజలు ఆశలు పెట్టుకున్నారని ఆయన వివరించారు. అయితే ఇప్పుడు జిల్లా విభజన జరిగితే ఈ జిల్లాకు కరువు ప్రభావిత జిల్లా గుర్తింపు తగ్గిపోవడం, కేంద్ర నిధులు కోల్పోవడం, అభివృద్ధి తీవ్రంగా దెబ్బతినే అవకాశాలు ఉన్నాయని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు.

**మూడేళ్లకే జిల్లా కేంద్రాన్ని ఎందుకంత హడావుడిగా విభజించాలి..**

జిల్లా కేంద్రాన్ని ఎందుకు మూడేళ్లకే విభజించాల్సి వచ్చిందని, ఎందుకంత హడావుడిగా ఒక నెలలోనే అన్నమయ్య జిల్లాను చీల్చి ,ఒక కార్నర్ గా చేశారన్నారు. కలెక్టరేట్ నిర్మాణానికి రూ 100 కోట్ల నిధులను గత జగన్ ప్రభుత్వంలో మంజూరు చేయించి, టెండర్ పక్రియ ను కూడా తాము పూర్తి చేయించామని, ఇంకా ఈ నిర్మాణ పనులు కూడా మొదలుపెట్టలేదన్నారు. అప్పుడు అన్నమయ్య జిల్లా ఏర్పడినప్పుడు 75 వ స్వాతంత్ర్య వేడుకలును రాష్ట్రంలో ఏ జిల్లాకు తక్కువగా కాకుండా ఘనంగా కార్యక్రమాలునిర్వహించామని ఆయన గుర్తుచేశారు. ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ను ఏర్పాటు చేశామన్నారు. కలెక్టర్ బంగ్లా నిర్మాణ పనులు కూడా ఇప్పటికి పూర్తవుతున్నాయన్నారు. జనాభా పెరిగి, నియోజక వర్గాల విభజన జరుగుతాయి కాబట్టి అప్పుడు జిల్లాల విభజన చేస్తే బాగుంటుందని, ఎందుకు మూడేళ్లకేజిల్లానువిభజించారని ఆయన ప్రశించారు. మూడు నియోజక వర్గాలకే పరిమితం ,చిన్న జిల్లాగా చేసి, సంబరాలు చేయడం ఆశ్చర్యంగా ఉందన్నారు. ఇక్కడ కలెక్టరేట్ కు 100 ఎకరాలు, యూనివర్సిటీ కి 100 ఎకరాలు,శిల్పారామం, నగర వనం, ఎం ఐ జి లే అవుట్ కు భూములను సేకరింప చేశామన్నారు. వేలాది మందికిఇళ్లకు స్థలాలలను అందించేందుకు ప్రభుత్వానికి ఒక్క రూపాయి ఖర్చు కాకుండా స్థలాలను అందచేసామన్నారు.

**శతాబ్ద కాల రాయలసీమ చరిత్ర - జిల్లా ఏర్పాటు ఒక్కరోజు పని కాదు...**

1808లో రాయలసీమ ఏర్పాటు తరువాత కడప, బళ్లారి జిల్లాలు ఏర్పడ్డాయన్నారు. 1858లో అనంతపురం,కర్నూలుజిల్లాలుఏర్పడ్డాయని,1911లో చిత్తూరు జిల్లా ఏర్పాటు అయిందన్నారు.

111 సంవత్సరాల తరువాత 2022లోతిరుపతి, నంద్యాల, సత్యసాయి, రాయచోటి జిల్లాలు నూతనంగా ఏర్పడ్డాయన్నారు .అప్పుడు రాయచోటి ప్రజల సంకల్పం నెరవేరిందని,ఈ ప్రాంతం అభివృద్ధి చెందుతుందని మనసు ఉప్పొంగిందన్నారు. రాయచోటి వంటి అభివృద్ధి చెందని ప్రాంతానికి సరైన మౌలిక వసతులు ఏర్పడటానికి కనీసం కొంత కాలం అవసరం ఉన్న పరిస్థితుల్లో మళ్లీ విభజన చేయడం ఈ ప్రాంత అభివృద్ధిని మరింత వెనక్కు నెడుతుందన్నారు. ఇరవై ,ముప్పై ఏళ్ళైనా ఈ జిల్లా కేంద్రాన్ని కొనసాగించి ఉంటే ఈ ప్రాంతం మరింత అభివృద్ధి చెందేదన్నారు.

మూడేళ్లకే జిల్లాను చీల్చి,అతి చిన్న జిల్లాగా చేసారన్నారు.ప్రజలమనోభావాలమేరకుముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు కలెక్టర్ ద్వారా వినతి పత్రం సమర్పించామన్నారు.

ప్రభుత్వానికి నివేదిస్తామని కలెక్టర్ తెలిపారన్నారు . ఈ జిల్లా కేంద్ర విభజనపై తాను మొదటగా మాట్లాడితే రాజకీయం అంటారని తాము వెయిట్ చేశామన్నారు.ఈ ప్రాంత ప్రజల మనోభావాలును ఈప్రాంతమేధావులు,విద్యావంతులు,న్యాయవాదులు, వ్యాపార, పారిశ్రామిక వేత్తలు ఉన్నారని, వారు బాధ్యతగా జిల్లాపై మాట్లాడతారని ఆశించామన్నారు. జిల్లాను యధాతధంగా ఉంచేందుకు ప్రభుత్వ పెద్దలకు ప్రజల నుంచి వినతులు వెళ్లాలన్నారు.



**కరువు నిర్మూలన, తాగునీటి, అభివృద్ధి ప్రాజెక్టులపై ప్రభావం.**

మదనపల్లె, తంబళ్లపల్లి, పీలేరు, రాయచోటి ప్రాంతాల్లో తీవ్రమైన తాగునీటి సమస్యలు ఉన్నాయన్నారు. వాటర్ ట్రాన్స్ పోర్ట్ ను అధిగమించాలని 2022 లో డిజైన్లు చేయించి, అప్పటి ముఖ్యమంత్రి జగన్ కు విన్నవించగా జె జె ఎం కు GO MS No. 565 ద్వారా రూ. 2370 కోట్లును తాగునీటి ప్రాజెక్టును మంజూరు చేశారని ఆయన గుర్తు చేశారు. వాటర్ గ్రిడ్ క్రింద 4 నియోజక వర్గాలకు సంబంధించి, రాయచోటి నియోజక వర్గంలోని 904 పల్లెలకు శాస్వితంగా త్రాగు నీరు అందించేందుకు వాటర్ గ్రిడ్ ను జగన్ మోహన్ రెడ్డి మంజూరు చేశారన్నారు.

అన్ని నీళ్ళను వెలిగల్లు నుంచి తీసుకుంటే ఇబ్బందులుఎదురవుతాయన్నఉద్దేశ్యంతోరాయచోటికి వెలిగల్లు నీటిని,మిగిలిన 3 నియోజక వర్గాలకు గండికోట నుంచి తీసుకోవాలని ఆనాడు జి ఓ లో కూడా పొందు పరచారన్నారు. పూర్తిగా వ్యవసాయ ఆధారితమైన ఈ ప్రాంతంలో వెయ్యి,రెండు వేల అడుగులకు బోర్లు వేసినా పడక పోవడంతో ,రైతుల దయనీయ పరిస్తితులను చూసి ప్రతి చెరువుకు నీటిని నింపాలన్న ఉద్దేశ్యంతో వెలిగల్లు నుంచి పాపాగ్నికి చాలా తక్కువగా ఫ్లో ఉంటుందని,

చెయ్యేరు, మాండవ్య ,బహుదా, పాపాగ్ని నదులు ఎక్కువగా వర్షాలు వస్తేనే నీళ్లువుండే పరిస్థితులు ఉంటాయన్నారు.శాస్వితంగా నీళ్లు ఉండాలన్న ఉద్దేశ్యంతో 27 టి ఎం సి లు వుండే గండికోట నుంచి కాలేటివాగు ద్వారా వెలిగల్లుకు , వెలిగల్లు నుంచి కంచాలమ్మ గండికి, హెచ్ ఎన్ ఎస్ ఎస్ కెనాల్ ద్వారా చిన్నమండెం మండలం లోని చెరువులకు నీరు అందించాలని,జరికోన నుంచి శెట్టిపల్లె గ్రామంలోని చెరువులకు నీరు అందించే పనులు,కాలేటివాగునుంచి లక్కిరెడ్డిపల్లె, రామాపురం మండలంలోని చెరువులకు నీరు అందించే పనులకు టెండర్లు పిలిపించి జి ఓ లు ఇప్పించి పనులను ప్రారంభింప చేశామన్నారు.కరోనా, వివిధ పరిస్థితుల వల్ల పనులు ఆలశ్యమైనా, పనులును ఒక రూపుకు తెచ్చామన్నారు. వాటర్ గ్రిడ్ పనులు ,వెలుగల్లు-గండికోట పనులు జరగాలన్న వివిధ ప్రాజెక్టులు పూర్తిగాఅమలులోకి రావాలంటే జిల్లా యథాతథంగా ఉండాలన్నారు.

**అన్నమయ్య జిల్లా సమగ్రతను కాపాడండి**

అన్నమయ్య జిల్లాను విభజించకుండా యథాతథం గా కొనసాగించాలని, ముఖ్యంగా రాయచోటి ప్రాంత అభివృద్ధి,కరువు నిర్మూలన, సాగునీరు, తాగునీటి ప్రాజెక్టుల కోసం జిల్లా సమగ్రతను కాపాడాలని ఆయన కోరారు.అభివృద్ధిలో ఏప్రాంతానికి తీసిపోని విధంగా ఇక్కడ అభివృద్ధి పనులు చేపట్టాలని, ఆ ఆశలనువమ్ముకానీయకుండా, జనగణన కార్యక్రమం , నియోజక వర్గాల పునర్విభజన జరిగిన తరువాత జిల్లాల విభజన జరగాలని, అంతవరకు ఆగాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. అన్నమయ్య జిల్లాను యథాతథంగా కొనసాగించాలని శ్రీకాంత్ రెడ్డి కోరారు.

మున్సిపల్ చైర్మన్ ఫయాజ్ బాష, వైస్ చైర్మన్ ఫయాజుర్ రెహమాన్, వైఎస్ఆర్ సిపి మైనారిటీ జిల్లా అధ్యక్షుడు బేపారి మహమ్మద్ ఖాన్, పట్టణ కన్వీనర్ నవాజ్ ,గాలివీడు మండల కన్వీనర్ మిట్టపల్లె యదుభూషన్ రెడ్డి,మాజీ వైస్ ఎంపిపి రమేష్‌రెడ్డి,కౌన్సిలర్లు షబ్బీర్, అన్నా సలీం, యువజన విభాగంరాష్ట్ర కార్యదర్శి సూరం వెంకట సుబ్బారెడ్డి, మాజీ జిల్లా విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు చుక్కా అంజనప్ప, సగినాల శివశంకర్,నాయకులు జూలూ,కనపర్తి చెన్నారెడ్డి, రైతు విభాగం అధ్యక్షుడు పూలుకుంటజనార్ధన్‌రెడ్డి,కొత్తపల్లెదేవేంద్రరెడ్డి,మస్తాన్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రమాదం అంచులలో విద్యుత్ స్తంభం.
# ఏ సమయంలో ఏమి జరుగునోన్న జనులు భీతి.

**కుందుర్పి డిసెంబర్ 11 జనసముద్రం న్యూస్ :**

మండల పరిధిలోని ఎర్రగుంట గ్రామంలో యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్యాంక్ శాఖ కలదు. ఈ క్రమంలోనే ఇక్కడ విద్యుత్ స్తంభం వెలుసగ విద్యుత్ తిగలు క్రిందికి తాకే విధంగా నెలకొంది. దీంతో ప్రమాద అంచుల్లో విద్యుత్ స్తంభం నెలకొంది ఆ గ్రామస్తులు విలేకరులు దృష్టికి తీసుకొచ్చారు. ఈ విద్యుత్ స్తంభం ఆ గ్రామానికి విద్యుత్ సౌకర్యం కల్పించి పాతికేళ్ళు గడిచిన స్తంభం వంగి పోగా ప్రధాన తీగలు క్రిందికి తాకే విధంగా నెలకొన్నాయని ఆ గ్రామస్తులు ఆందోళన చెందుతున్నారు. తద్వారా విద్యుత్ తీగలు క్రిందకు పడే ప్రమాదం జరుగుతుందన్న భయాందోళన గ్రామస్తులు భీతి నెలకొంది. ఇక్కడికి పెద్ద పెద్ద వాహనాలు వస్తే విద్యుత్ తీగలను వ్యక్తులు పెద్దకట్టి తో పైకి ఎత్తి వాహనాలు ముందుకు పయనిస్తాయని తెలిపారు. విద్యుత్ స్తంభం వద్ద తీగలు కిందకు వేలాడుతాయని ప్రమాదం జరగక అధికారులు ఆగమేఘాల మీద స్పందించడం కన్నా ప్రమాదం జరగక మునుపే నివారణ చర్యలు తీసుకోవాలని ఆ గ్రామస్తులు కోరారు అంతేకాకుండా బ్యాంకు పనుల నిమిత్తం నేటి అనేక గ్రామాల ప్రజలు ఇక్కడికి వస్తుంటారని వివరించారు ఇప్పటికైనా ట్రాన్స్కో విద్యుత్ ఏ ఈ స్పందించి ప్రమాదం జరగక మునుపే వెంటనే స్పందించి వంగిపోయిన విద్యుత్ స్తంభాన్ని మరమ్మత్ ఏర్పాటు చేసేలా నూతన




విద్యుత్ స్తంభం ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలసిన ఆవశ్యకత ఎంతైనా ఉంది గ్రామస్తులు కోరారు.

## నూతన వైఎస్ఆర్సిపి కన్నాపురం గ్రామ కార్యవర్గం



**జనసముద్రం న్యూస్**

**ఏలూరు జిల్లా డిసెంబర్ 11 ద్వారకాతిరుమల.**

నూతనంగా ఎన్నుకోబడిన కన్నాపురం గ్రామం వైఎస్సార్సీపి పార్టీ ప్రెసిడెంట్ బాదిన శివకృష్ణ , ప్రధాన కార్యదర్శులు పెరుమాళ్ళ సామర్తి, కే.ఆర్ కృష్ణంరాజు , ఆచంట బుల్లి బాబు, కుంచె రాఘవులు కార్యదర్శులు సుంకరి రవికుమార్ పెరుమాళ్ళ యేసు ,తోలేటి వెంకటసుబ్బయ్య ,కొండేటి నాగయ్య ,బూత్ కన్వీనర్ దెయ్యాల రమేష్ ,సోషల్ మీడియా తాతపూడి వర్మ ను ఎన్నుకున్నారు.

## గుడ్ టచ్ బ్యాక్ టచ్ అవగాహన నిర్వహించిన నందివాడ ఎస్సై



**జనసముద్రం న్యూస్ గుడివాడ ప్రతినిధి డిసెంబర్.11.**

తమిరిశ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అవగహన సదస్సు నిర్వహించి గుడ్ టచ్, బ్యాడ్ టచ్, బాలలపై జరిగే నేరాలు, మాదక ద్రవ్యాల వినియోగం వల్ల జరిగే నష్టాలు & సైబర్ మోసాలపై, బాల్య వివాహాలు, డిజిటల్ అరెస్ట్, డైల్ 112, 1930 అవగాహన కార్యక్రమంను గుడివాడ శక్తీ టీం తో కలసి నిర్వహించిడం జరిగింది

జిల్లా ఎస్పీ శ్రీ విద్యాసాగర్ నాయుడు ఐపీఎస్ ఆదేశాల మేరకు, గుడివాడ ఎస్ డి పి ఓ ధీరజ్ వినీల్ ఉత్తర్వులు మేరకు, గుడివాడ రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎస్.ఎల్.ఆర్ సోమేశ్వరావు,ఎస్.ఐ.శ్రీనివాస్ ఈ రోజు నందివాడ పోలీస్ స్టేషన్ పరిధిలో తమిరిశ జడ్పీహ్ స్కూల్ విద్యార్థులకు బాలలపై జరిగే నేరాలు, రహదారి భద్రతా పై,మాదక ద్రవ్యాల వినియోగం వల్ల జరిగే నష్టాలు & సైబర్ మోసాలపై అవగాహన కల్పించారు. సుమారు 150 మంది విద్యార్థులు ఈ కార్యక్రమానికి హాజరై, వారి భద్రత, నేరాలపై అవగాహన పొందారు. ఈ కార్యక్రమంలో ముఖ్యంగా బాలికలకు ఏవైనా బ్యాడ్ టచ్ సంఘటనలు ఎదురైనపుడు ఎలా స్పందించాలి, సైబర్ మోసాలకు బలికాకుండా ఎలా జాగ్రత్తలు తీసుకోవాలి, మాదక ద్రవ్యాల వినియోగం వల్ల కలిగే దుష్ఫలితాలు మరియు వాటి వల్ల వ్యక్తిగత మరియు సామాజిక జీవితంపై కలిగే ప్రభావాలను గురించి విద్యార్థులకు వివరించారు.

ఈ అవగాహన కార్యక్రమం ద్వారా విద్యార్థుల్లో భద్రతపై అవగాహన పెంపొందించి, ఏవైనా అనుమానాస్పద ఘటనలు ఎదురైతే ఏ విధంగా పోలీసుకు సమాచారం ఇవ్వాలి అని, 112 కాల్ , 1930, శక్తి యాప్ ద్వారా ఎలా సమాచారం అందించాలి మరియు సహాయం పొందాలి అని, శక్తి టీం సభ్యులు కూడా పూర్తిగా వివరించారు

## మాజీ జెడ్పిటిసి దంపతులను సన్మానించిన జిల్లా లైన్స్ క్లబ్ గవర్నర్.



**జనసముద్రం న్యూస్**

**ఏలూరు జిల్లా డిసెంబర్ 11 ద్వారకాతిరుమల.**

చంద్రబాబు ముఖ్యమంత్రి అయినందుకు నవంబర్ 25 న సుమారు 350 కిలోమీటర్లు ద్వారకాతిరుమల నుంచి పాదయాత్ర ప్రారంభించి డిసెంబర్ 9 న కాలినడకన సింహాచలం చేరుకుని శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారిని దర్శించుకున్నారు. అనంతరం సింహాచలం నుంచి ఇంటికి తిరిగి వచ్చిన ద్వారకాతిరుమల మండల మాజీ జెడ్పిటిసి సభ్యులు మరియు ద్వారకాతిరుమల మండల లైన్స్ క్లబ్ అధ్యక్షురాలు మొగతడకల లక్ష్మీ రమణి,శ్రీనివాసరావు దంపతులను బుధవారం రాత్రి మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి సన్మానించిన ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా లైన్స్ క్లబ్ గవర్నర్ పాపారావు నాయుడు.

ఈ కార్యక్రమంలో లైన్స్ క్లబ్ జిల్లా కార్యదర్శి కామేశ్వరరావుకోశాధికారిరామేలింగేశ్వరావు,మొగతడకల ఓం ప్రకాష్, లైన్స్ క్లబ్ సభ్యులు తదితరులున్నారు.

## కారంపూడి మండలాన్ని మా ఎమ్మెల్యే అభివృద్ధి పథంలో నడుపుతారు : కారంపూడి మండల టీడీపీ నాయకులు



**జనసముద్రంన్యూస్, కారంపూడి, డిసెంబర్ 11**

కారంపూడి మండలం లో 15వేలు దొంగ సంతకాలు వైసీపీనాయకులుపెట్టించుకొనిడబ్బాకొట్టుకుంటున్నారని, అరాచక పాలనకు కేరాఫ్ అడ్రస్ వైసీపీ పార్టీ అని కారంపూడి మండల టిడిపి నాయకులు అన్నారు. గురువారం మీడియాతో మాట్లాడుతూ..

ఈ 18నెలల పరిపాలన కాలంలో మా ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి నియోజకవర్గం లో ఎక్కడా కూడా ఎలాంటి అరాచకం, అవినీతిని లేకుండా మంచి పరిపాలనను అందిస్తున్నారని, కారంపూడి కే కోటి 20లక్షలు నిధులు కేటాయించి సీసీ రోడ్లు లాంటి పలు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారని, రాబోయే మూడున్నర సంవత్సరాలు కూడా మంచి పరిపాలనను అందించి మా కారంపూడి మండలాన్ని అభివృద్ధి పథంలో నడుపుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో కారంపూడి పట్టణ టిడిపి మాజీ అధ్యక్షుడు కటికల బాలకృష్ణ, అధ్యక్షుడు శేషగిరి, చప్పిడి రాము, తండా మస్తాన్ జానీ, గోళ్ళ సురేష్ యాదవ్ పలువురు టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సర్పంచ్ ఎన్నికల్లో అధికార పార్టీదే హవా



**చొప్పదండి(జనసముద్రం న్యూస్):**

తెలంగాణలో తొలి విడత పంచాయతీ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ హవా కొనసాగింది. చొప్పదండి మండలంలో కాంగ్రెస్ పార్టీ అత్యధిక స్థానాలు గెలుపొంది తొలి స్థానంలో ఉంది. చిట్యాల పల్లే గ్రామ సర్పంచ్ గా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బద్దెన పల్లి లక్ష్మీ, భూపాల పట్నం గ్రామ సర్పంచ్ గా కాంగ్రెస్ అభ్యర్థి మడిపల్లి సంజీవ్ కుమార్ గెలుపొందగా.. రుక్మాపూర్ సర్పంచ్ గా కాంగ్రెస్ అభ్యర్థి కర్రె ప్రేమలత శ్రీనివాస్, చకుంట సర్పంచ్ గా కాంగ్రెస్ అభ్యర్థి పురం మాధవి రాజేశం, సాంబయ్య పల్లి సర్పంచ్ గా మాచర్ల రమాదేవి జగన్, రెవెల్లె సర్పంచ్ గా బందారపు అజయ్ గౌడ్. కొలిమికుంట సర్పంచ్ గా చొక్కాల తిరుపతి, గుమ్లాపూర్ సర్పంచ్ గా లింగాల ఆనంద్, వెంకట్రావ్ పల్లి కత్తి ఆనంద్ గెలుపొందారు. వార్డు మెంబర్లలో కాంగ్రెస్ మొదటి స్థానం, తరువాత స్థానాలలో గెలుపొందిన బిఆర్ఎస్, బిజెపి, ఇతరలు వారి స్థానాలలో విజయ దుందుభి మోగించారు. కాంగ్రెస్ శ్రేణులు సంబరాలు చేసుకుంటున్నాయి. ఇతరుల స్థానాలలో గెలిచిన వారు కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారు.

## 16 నుండి రసజ్ఞ బహు భాషా జాతీయ నాటకోత్సవాలు

- కళాభారతి వేదిక
- 10వ సారి నిర్వహిస్తోన్న రసజ్ఞ సాంస్కృతిక సేవా సంస్థ
- మేయర్ పీలా శ్రీనివాసరావు






**జనసముద్రం న్యూస్, అసీల్ మెట్ట,విశాఖపట్నం,డిసెంబర్12,**

రసజ్ఞ సాంస్కృతిక సేవా సంస్థ ఈ నెల 16వ తేదీ నుండి మూడు రోజుల పాటు బహు భాషా నాటకోత్సవాలు నిర్వహిస్తుంది. మద్దిలపాలెం కళాభారతి వేదికగా ఈ బహు భాషా జాతీయ నాటకోత్సవాలు వరుసగా 10వ సారి జరుపుతుంది. ఈ విషయాన్ని నగర మేయర్ పీలా శ్రీనివాసరావు వెల్లడించారు. గురువారం సాయంత్రం తన ఛాంబర్ లో మేయర్ పీలా శ్రీనివాసరావు ఈ జాతీయ నాటకోత్సవాల పోస్టర్ ను ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర సాంస్కృతికమంత్రిత్వశాఖలసమన్వయంతోనిర్వహించే ఈ బహు భాషా నాటకోత్సవాల వివరాలను ఆయన వెల్లడించారు. తొలి రోజు అయిన మంగళవారం కోలాటం, జానపద నృత్యాలు ఉంటాయి. విశిష్ట సేవా పురస్కారాలను తెలుగు యూనివర్సిటీ ఆచార్యులు బి హెచ్‌పద్మప్రియకు,పాండిచేరియూనివర్సిటీ డా.పవిత్రకు ఎయు అతిధి అధ్యాపకురాలు డి. హేమా వెంకటేశ్వరి లకు విశిష్ట రంగ సేవా పురస్కారాలు 2025 ప్రదానం చేస్తారు. అనంతరం ఒకే ఒక్క సారి తెలుగు నాటకం బి.శ్రీనివాసరావు రచనను బి.మంజునాథ్ దర్శకత్వంలో సిరిమువ్వ కల్చర్స్ హైదరాబాద్ సభ్యులు ప్రదర్శిస్తారు. 17వ తేదీ బుధవారం బెంగాలీ సంప్రదాయ జానపద నృత్యాలు ప్రదర్శిస్తారు.

అదే రోజు కొన్ని బంగ్లా / హిందీ పాటలు కూడా ఆయా గాయకులు పాడుతారు.

చిత్రాంగద నృత్య నాటకంవిశాఖబెంగాలీ బెంగాలీకళాకారులుప్రదర్శిస్తారు. డాలియా బెంగాలీ నాటకం డెబాసిస్ దత్ దర్శకత్వంలో ప్రదర్శిస్తారు. రచన రవీంద్రనాథ్ ఠాగూర్. ఈ నాటకానికి ముందు గరిమాకరమాకర్ హిందీ బెంగాలీ గీతాలాపన ఉంటుంది.

18వ తేదీ గురువారం స్నిగ్ధ రాసిన ధన్యోస్మి నాటకం డా.వేమలి త్రినాథరావు – డి. హేమా వెంకటేశ్వరి దర్శకత్వం లో రసజ్ఞ సాంస్కృతిక సేవా సంస్థ సభ్యులు ప్రదర్శిస్తారు. అనంతరం దండు నాగేశ్వర రావు రాసిన ముళ్ళ తీగలు నాటక ప్రదర్శితం అవుతుంది.

దీనికి పివిఆర్ మూర్తి దర్శకత్వంలో నవరసథియేటర్ ఆర్ట్స్ అసోసియేషన్ సభ్యులు ప్రదర్శిస్తారు.

ప్రారంభంలో జానపద నృత్యాల ప్రదర్శన కూడా చోటుచేసుకుంటాయి. కేంద్ర ప్రభుత్వ సాంస్కృతిక మంత్రిత్వ శాఖ, ఆంధ్రప్రదేశ్ సాంస్కృతిక శాఖల సహకారంతో

ఈ బహు భాషా నాటకోత్సవాలు ఏర్పాటవుతున్నాయి. కాప్స్టన్ సర్వీసెస్ లిమిటెడ్, ల్యాండ్ పవర్ రియల్ ఎస్టేట్, సీఎంఆర్, కంకటాల సౌజన్యంతో ఈ బహు భాషా నాటకోట్సవాలు ఏర్పాటవుతున్నాయని రసజ్ఞ వ్యవస్థాపక అధ్యక్షుడు డా వేమలి త్రినాథ్ రావు తెలిపారు.

ఈ ప్రదర్శనలకు ఎలాంటి ప్రవేశ రుసుం లేదని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సినీ నిర్మాత పీలా తిలక్, అక్షర సారధి జర్నలిస్ట్ బొడ్డేటి సూర్య చంద్రశేఖర్,రాపేటి గోవింద్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా వైద్య విద్య కోసం అనపర్తి గళం కోటి సంతకాల మహా యజ్ఞం

**జనసముద్రంన్యూస్:అనపర్తి, కర్రిదుర్గారెడ్డి, డిసెంబర్:11**

ప్రభుత్వ వైద్య కళాశాలల ప్రైవేటీకరణ నిర్ణయానికి వ్యతిరేకంగా వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ చేపట్టిన కోటి సంతకాల కార్యక్రమం అనపర్తిలో ప్రజా ఉద్యమంగా మారింది.వైయస్ఆర్సీపీ రాష్ట్ర అధ్యక్షులు వైయస్ జగన్ మోహన్ రెడ్డి పిలుపు మేరకు, అనపర్తి నియోజకవర్గ సమన్వయకర్త, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ప్రజలు మద్దతు తెలియజేశారు.

నాలుగు మండలాల్లో గ్రామాలు సందర్శిస్తూ, ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ వైద్య కళాశాలల ప్రైవేటీకరణ వల్ల కలిగే తీవ్ర ప్రభావాన్ని పార్టీ శ్రేణులు ప్రజలకు వివరించారు.

ఈఅవగాహన యాత్ర ఫలితంగా అనపర్తి నియోజకవర్గంలోనే భారీ సంఖ్యలో ప్రజలు ముందుకు వచ్చి తమ అభిప్రాయాన్ని తెలియజేశారు.





ఈ కార్యక్రమంలో భాగంగా 60,129 మంది ప్రజలు సంతకాలు చేసి, ప్రజా వైద్యాన్ని కాపాడాలనే తమ సంకల్పాన్ని వ్యక్తం చేశారు.సేకరించిన పత్రాలను జిల్లా వైయస్ఆర్సీపీ కార్యాలయానికి పంపేందుకు ప్రత్యేక వాహనం ఏర్పాటుచేశారు.

పార్టీ కార్యాలయంలో మీడియా,ప్రజల సమక్షంలో కోటి సంతకాల పత్రాలను ప్రదర్శించిన అనంతరం, డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి జెండా ఊపి వాహనాన్ని పంపించారు.

ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ,ప్రభుత్వ వైద్య కళాశాలల ప్రైవేటీకరణ దారుణం.ప్రజా వైద్యాన్ని అమ్మకానికి పెట్టే ఈ నిర్ణయాన్ని ప్రభుత్వం వెంటనే ఉపసంహరించకపోతే ప్రజల ఆగ్రహాన్ని ఎదుర్కోవాల్సి వస్తుంది అని మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి తీవ్రంగా హెచ్చరించారు. డిసెంబర్ 15 జిల్లా కార్యాలయం నుంచి పార్టీ కేంద్ర కార్యాలయానికి పత్రాల తరలింపు డిసెంబర్ 17నా వైయస్ జగన్ మోహన్ రెడ్డి గవర్నర్ కి కోటి సంతకాల ప్రతులను అందజేయనున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున వైయస్ఆర్సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొని ప్రజా వైద్య పరిరక్షణలో తమ పాత్రను నిర్వర్తించారు.

## కాలాన్ని శశించేవాడే కాలభైరవుడు.

- శివుడులోని నుంచి పుట్టిన వారే కాలభైరవుడు...
- కాలాన్ని శాసించే లయ కారుణ్యుడే కాలభైరవుడు.
- తలరాతును మార్చే శక్తి కల వారే.
- సృష్టిని శాసించే లయ కారుణ్యుడే.
- ఎలాంటి బీతి, భయాలునైన విధ్వంసం చేసే రౌద్రుడు.
- బ్రహ్మ ఐదవ,తలను గోటితో గిల్లేసిన దేవతలకే అధిపతి.
- అష్టరూపాలలో వెలిసిన ఆ స్వామి.
- శివుడికి సమానంగా పూజలు అందుకునే వారే కాలభైరవ ఈశ్వరుడు....



**కుందుర్పి, డిసెంబర్ 11, జనసముద్రం న్యూస్:**

శివుడు లోంచి పుట్టిన వారే శ్రీకాళభైరవేశ్వరుడు అని చెప్పడంలో ఎలాంటి సందేహం లేదు.. జగత్ సృష్టిని శాసించే లయ కారునిని శాసించే పరమ భక్తుడు లయకారున్ని కాలాన్ని శాసించే భక్తుడు భ్రంగి నల్లవాడు దిగంబరుడు విధ్వంసుడు భయంకరుడే కాలభైరవుడు. శివుడికి సరి సమానంగా పూజలను అందుకునే వాడు కాలభైరవ ఈశ్వరుడు. స్వామి వారిని ఆలయాన్ని సందర్శించి బాప్తిశ్రద్ధలతో నియమనిష్ఠితో పూజించేలా స్వామి వారిని ఆరాదిస్తే వారి తలరాతన మార్చే శక్తి గల గొప్పవాడే కాలభైరవ ఈశ్వరుడు అనడం సందేహం లేదు. ఆనాడు కటిక చీకటిలో మగ్గిన కుందుర్పిలో వెలసిన మోపరాయి గుడిలో కాలభైరవేశ్వర, లేదా సిద్దేశ్వర ఆలయాలు ఉప ఆలయాలు వెలిశాయి. ఈ ఆలయంలో సిద్దేశ్వరుడు పుట్ట వెలసడం అనునిత్యం నాగుపాము స్వామి వారిని సందర్శించి వెళ్లడం జరిగేది. కుమ్మర కులస్తుల ఆరాధ్య దైవం ఇంటి ఎలివేలుపులుగా ఆ స్వామివారు వెర జల్లుతున్నాడు. ఆనాడు స్థితల స్థితికి చేరిన ఈ దేవాలయాన్ని కుమ్మరి కులస్తుల ఆర్థిక సహాయ సహకారాలతో వీరిఖ ఆధ్వర్యంలో నేడు సుందరంగా నిర్మించడం విశేషం. త్రిమూర్తులలో ఒకడైన బ్రహ్మ ఐదవ తలను కాళీ గోరతో గిల్లేసిన కాలభైరవుడు ఆయన అష్టకం చెడు సమానానికి బ్రహ్మాస్త్రంగా నిలిచి దుష్టశక్తులను అరికట్టడానికి దోహదం చేస్తుంది. అష్ట భైరవుడు ఎనిమిది రూపాలలో వెలిశారు. క్రోధ భైరవ ఉన్మత్త భీష్మ సంబర అనితంగా రాబరు చెండా కపాల భైరవ రూపాలలో కొలువుదీరేలా భక్తులకు మహాభైరవుడు స్వరూపుడు భైరవుడుగా దర్శనమిస్తారు. నాడు చిన్న మంటపంలో గత ఐదు దశాబ్దాల క్రితం ఈ ఆలయం వెలసి దీపారాధన పూజలకు నోచుకునేది కాదు. నేడు ఆ స్వామివారు నిరంతరం విద్యుత్తు వెలుగులో కాంతులతో సౌకర్యాలతో విరుజల్లుతూ సోబాయితంగా సుందరమైన ఆలయం నిర్మించగా. స్వామి వారిని భక్తులు ఆదివారం శని బుధవారం వారాలలో వేద పండితుల మంత్రం చర్ల తో విశేష పూజ కార్యక్రమాలు నోచుకుంటున్నాయి. సర్వకోటి దేవత దేవతలకే అతిపెద్ద వాడు శక్తివంతుడు గొప్పవాడు శ్రీ కాలభైరవేశ్వరుడు. సాధారణంగా మనలో ఉన్న భయాలను పోగొట్టుకొని మానసిక ప్రశాంతత లబ్ధి యుముక్తి పొందడానికి ఆలయాలను భక్తులు సందర్శిస్తారు. ముఖ్యంగా మృత్యుభయాలను కానీ వీధి భయభ్రాంతులను తొలగించాలంటే శివుడు శక్తి స్వరూపంలో వెలసిన మహా రుద్రరూపమై వీరభద్రుడు కాలభైరవుడు ఇరువురిని భక్తుల సందర్శించి స్వామి అనుగ్రహం పొందితే. ఎంతటి భయాలను పరుగులు తీయాల్సిందే. స్వామివారికి అటుకులు బెల్లం మిశ్రమంతో చేసి నైవేద్యంగా సమర్పిస్తారు. మహా రుద్రరూపమైన వీరభద్రుడు కాలభైరవుడు కాశీలో చైత్ర పాలకుడిగా వెలిసిన కాలభైరవుడు ఇరువురు శివుని అంశ సంభూతులే ఆవిర్భావించిన వారే. ఆ స్వామివారికి బూడిద గుమ్మడికాయలతో దీపారాధన చేస్తే అష్ట దరిద్రాలు పోతాయని భక్తులలో ప్రగాఢ నమ్మకం కలదు. కాగా కాలాన్ని శాసించే వాడే ఆసక్తి కేవలం ఒక్కకాల భైరవుడికే కలదు. ఎవరైతే స్వామి వారిని పూజించితే ఉపాసన ద్వారానే భక్తి ప్రజల ధనవంతుల అవుతారని అనడంలో అతిశయోక్తి లేదు. తగాదాలు గొడవలు అయినా సరే స్వామి ఎప్పుడైనా పూజించవచ్చు. ఉపాసన దీక్ష సరైన పద్ధతులు చేస్తే మంచి సమయం మీకు ఆసన్నం అవుతుంది. శివుడు ఆజ్ఞ లేనిదే చీమ కూడా కుట్టదన్న అన్నది నానుడి. ఈ క్రమంలోనే కాలభైరవ స్వామి వారిని భక్తులు ప్రసన్నం చేసుకోండి. కాలభైరవ శనెశ్వర రక్షధారణ చేయడం వల్ల మీకు సర్వస్వం మంచి ఫలితాలు కలుగుతాయి. మీ జీవితాలను మార్చేసిన గొప్ప మహిమాన్వితుడు కాలభైరవేశ్వరుడు. ఏది ఏమైనా ఏ దేవాలయమైనా నాడు కటిక చీకటిలో మగ్గి ఉందో. పూజలోపన పునస్కారాలకు నోచుకోలేదు. తిరిగే అదే దేవాలయం అదే తరహాలో పూర్వ వైభవం వచ్చేలా వెలుగుకు నోచుకునేలా నిత్య పూజలను మహాదర్శ వచ్చి తీరాల్సిందేనని చెప్పడానికి చక్కటి ఉదాహరణ. స్థానిక కాలభైరవ ఆలయం కన్నడంలో ఎలాంటి సందేహం లేదు.